LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,214 | పేజీలు -12 | మంగళవారం -02 - జూన్ - 2026 | వెల రూ.2/-



### నీట్ రీ-టెస్ట్‌పై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు..
# సీబీటీ పిటిషన్ తిరస్కరణ

ఢిల్లీ: నీట్ (యూజీ) 2026 రీ-టెస్టును కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. దీంతో, ముందుగా నిర్ణయించిన ప్రకారం జూన్ 21న ఓఎంఆర్ విధానంలోనే ఈ పరీక్ష జరగనుంది. ఈ మేరకు ఆర్జేడీ ఎంపీ సుధాకర్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ దశలో పరీక్షా విధానాన్ని మార్చడం వల్ల తీవ్రమైన నిర్వహణాపరమైన సవాళ్లు ఎదురవుతాయని కోర్టు అభిప్రాయపడింది. సమయాభావం, ఎన్టీఏపై ఉన్న ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. "ఇలాంటి అభ్యర్థనలను గతంలోనే తిరస్కరించాం. ఈ అంశాన్ని వెకేషన్ తర్వాత జులైలో విచారిస్తాం" అని జస్టిస్ నరసింహ స్పష్టం చేశారు. మే 3న జరిగిన నీట్ (యూజీ) 2026 పరీక్షలో పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో దాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. వాట్సాప్‌లో సర్క్యులేట్ అయిన 'గెస్ పేపర్'లోని సుమారు 120 ప్రశ్నలు అసలు ప్రశ్నపత్రంతో సరిపోలడంతో ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరుగుతోంది. 22 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్ణయించారు. జూన్ 21న జరిగే రీ-టెస్ట్ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) బహుళస్థాయి అథెంటికేషన్, పటిష్ఠ నిఘా వంటి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. మరోవైపు, నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు 2027 నుంచి నీట్ (యూజీ)ని సీబీటీ విధానంలో నిర్వహించేందుకు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఎన్టీఏ కోర్టుకు తెలిపింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో పరీక్ష విధానంపై విద్యార్థులకు స్పష్టత లభించింది.

### మే నెలలో తిరుమలకు పోటెత్తిన భక్తులు..
# శ్రీవారికి రికార్డు స్థాయి ఆదాయం

తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయానికి మే నెలలో భక్తులు పోటెత్తారు. వేసవి సెలవులు, విద్యాసంస్థలకు విరామం కావడంతో దేశవిదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో మే మాసంలో శ్రీవారి దర్శనాలు, హుండీ ఆదాయం, తలనీలాల సమర్పణలో కొత్త రికార్డులు నమోదైనట్లు టీటీడీ తాజాగా గణాంకాలను విడుదల చేసింది. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం.. మే నెలలో మొత్తం 25,46,168 మంది భక్తులు శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, భక్తుల రద్దీ తగ్గలేదు. రద్దీకి అనుగుణంగా టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా సర్వదర్శనం భక్తులు వేచి ఉండే కంపార్ట్‌మెంట్లలో నిరంతరాయంగా తాగునీరు, పాలు, అన్నప్రసాదాలు అందించి వారికి ఇబ్బంది కలగకుండా చూసింది. స్వామివారిపై తమకున్న భక్తిని భక్తులు కానుకల రూపంలో సమర్పించారు. మే నెలలో శ్రీవారి హుండీ ద్వారా రికార్డు స్థాయిలో రూ.120.28 కోట్ల ఆదాయం లభించింది. ఒకే నెలలో ఈ స్థాయిలో ఆదాయం రావడం తిరుమల చరిత్రలోనే అరుదు. నగదుతో పాటు బంగారం, వెండి ఆభరణాలను కూడా భక్తులు పెద్దఎత్తున సమర్పించారు. ఇక, మే నెలలో 12,29,773 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## రైతు డిస్కం పేరిట విద్యుత్తు ప్రైవేటీకరణకు కుట్ర: కె.కవిత

హైదరాబాద్: రాష్ట్రంలో రైతు డిస్కం ఏర్పాటు పేరుతో విద్యుత్తు రంగాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించే కుట్ర జరుగుతోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 'ఆరు నెలలుగా రహస్యంగా ఉంచిన రైతు డిస్కం అంశాన్ని ఇప్పుడు బయటపెట్టడం వెనుక పెద్ద వ్యూహమే ఉంది. మిగిలిన రెండు డిస్కంలను ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలున్నాయి. రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా రైతు డిస్కం ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం' అని పేర్కొన్నారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారి చేయి తొలగించిన ఘటనపై ప్రభుత్వం బాధ్యత వహించాలని, బాధిత చిన్నారి పేరుపై రూ.25 లక్షలు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు ప్రాజెక్టులో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను దసరాలోపు ప్రారంభించాలని లేదంటే మరుసటి రోజు నుంచే పాదయాత్ర చేపడతామని కవిత హెచ్చరించారు.

# 'సర్'పై అప్రమత్తంగా ఉండాలి: కేటీఆర్

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై బీఆర్ఎస్ కార్యకర్తలకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు. క్లాసిక్ గార్డెన్‌లో బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూన్ 25 నుండి సర్ ప్రారంభమవుతుందని.. సర్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "కాంగ్రెస్ పాలనలో పరిశ్రమలకు వారానికి మూడు రోజులు పవర్ హాలిడే ఉండేది. 65 సంవత్సరాలలో కాంగ్రెస్ చేయని పని ఆరు నెలల్లో కేసీఆర్ చేసి చూపించారు. 24 గంటల పాటు రైతులకు, పరిశ్రమలకు కేసీఆర్ నాణ్యమైన కరెంటు ఇచ్చారు" అని కేటీఆర్ గుర్తు చేశారు. "వ్యవసాయానికి రోజుకు మూడు గంటల కరెంటు ఇస్తే చాలు అన్నా రేవంత్ రెడ్డి.. ఇప్పుడేమో రైతులకు 24 గంటలు కరెంటు ఇస్తామని ప్రగల్భాలు పలుకుతున్నాడు. 35 వేల ఓటర్లు డిఫెన్స్ ల్యాండ్‌లో ఇల్లు కట్టుకున్నారు. వారి ఓటు హక్కు ఉండాలంటే సర్‌లో నమోదు చేసుకోవాలి. హైదరాబాద్‌లో మొత్తం బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించారు. గ్రామాల్లో రేవంత్ 420 మోసపూరిత హామీలను నమ్మి కాంగ్రెస్‌కు ఓట్లు వేశారు. దేశం మొత్తం కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకుంటే మనం నెత్తి మీద పెట్టుకున్నాం. ..సుమారు 2 లక్షల పట్టాలు కేసీఆర్ ఇచ్చారు.. రెండున్నర సంవత్సరాల్లో ఒక్క ఇండ్ల పట్టాలు అయినా రేవంత్ ఇచ్చారా?. స్కూటీ లేదు లూటీ మాత్రం నడుస్తుంది. రైతుబంధు లేదు రాహుల్ బంధు నడుస్తుంది. రైతులకు యూరియా ఇచ్చే దిక్కు లేదు. ధాన్యం కొనే దిక్కు లేదు కానీ.. రైతులకు రైతు డిస్కం తెస్తారంటా?. రైతులకు ఉరి వేయడానికే రైతు డిస్కం తెస్తున్నారు. పశ్చిమ బెంగాల్ లో 95 లక్షల ఓట్లు సర్ పేరుతో తీసేశారు.. కోర్టుకు వెళ్లారు.. కోర్టులో ఉండగానే ఎన్నికలు జరిగాయి బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారు. అందరూ సర్‌లో పాల్గొని.. మన ఓట్లు తొలగించకుండా మనం అప్రమత్తంగా ఉండాలి" అని కేటీఆర్ సూచించారు.

### ఇరాన్ రాజకీయాల్లో కార్చిచ్చు: 'సైనిక తిరుగుబాటు' అంటూ
# అధ్యక్షుడు పెజెష్కియాన్ రాజీనామా

ఢిల్లీ: ఇరాన్‌లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తన పదవికి అధికారికంగా రాజీనామా చేస్తూ.. దేశ సుప్రీం లీడర్ అయాతొల్లా మొజ్తబా ఖమేనీకి లేఖ సమర్పించడం అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టిస్తోంది. దేశంలో సైన్యం 'నిశ్శబ్ద తిరుగుబాటు' (ఉబఅవ్ వీఅశ్రీఝుతీఎ జశీబజూ న్ఫ్) కు పాల్పడిందని, ఎన్నికైన పౌర ప్రభుత్వాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి అధికారాలన్నింటినీ లాగేసుకుందని పేర్కొంటూ పెజెష్కియాన్ తన రాజీనామా లేఖలో బాంబు పేల్చారు. వివిధ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం.. ఇరాన్ ప్రభుత్వంలో కొన్ని నెలలుగా కొనసాగుతున్న అంతర్గత పోరు ఈ నిర్ణయంతో క్లైమాక్స్‌కు చేరింది. దేశంలోని కీలకమైన, వ్యూహాత్మక నిర్ణయాలన్నింటి నుంచి తనను, తన మంత్రివర్గాన్ని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్లు పూర్తిగా పక్కనబెట్టారని అధ్యక్షుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏర్పడిన ఈ అధికార శూన్యతను ఆసరాగా చేసుకుని, ఐఆర్‌జీసీలోని కఠినతరమైన హార్డ్‌లైనర్ గ్రూపులు దేశ పరిపాలనను తమ గుప్పిట్లోకి తీసుకున్నాయని ఆయన ఆరోపించారు.

సైన్యం చర్యలపై తీవ్ర అసంతృప్తి

ఇటీవల పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో జరిగిన ఉద్రిక్తతలు, యూఏఈ పై జరిగిన డ్రోన్, క్షిపణి దాడుల వెనుక ఐఆర్‌జీసీ మిలిటరీ నాయకత్వమే ఉందని పెజెష్కియాన్ లేఖలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి కనీస సమాచారం కూడా లేకుండా సైన్యం ఇష్టారాజ్యంగా జరిపిన ఈ దాడులను ఆయన "కేవలం ఒక పిచ్చిచర్య (మీుఐఅవంం)" గా అభివర్ణించారు. బాధ్యతారాహిత్యమైన ఇటువంటి చర్యల వల్ల దేశం కోలుకోలేని పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. "ఇలాంటి అసాధారణ పరిస్థితుల్లో, రాజ్యాంగం నాకు కల్పించిన కనీస బాధ్యతలను కూడా నేను నెరవేర్చలేకపోతున్నాను. అందుకే ఈ పీఠంపై కొనసాగడం అర్థరహితం" అని రాజీనామా లేఖలో పెజెష్కియాన్ పేర్కొన్నారు.

ఉత్కంఠలో టెహ్రాన్.. తదుపరి ఏంటి?

తన అధికారాలను సైన్యం క్రమంగా లాగేసుకోవడాన్ని నిరసిస్తూ.. పదవి నుంచి తప్పుకునే ముందే అధ్యక్షుడు పెజెష్కియాన్ ఈ విధంగా తిరుగుబాటు జెండా ఎగరేశారు. అమెరికా - ఇరాన్ మధ్య శాంతి చర్చలు ఒక కొలిక్కి వస్తున్న తరుణంలో, ఇరాన్ దేశాధినేతే తిరుగుబాటు ఊహాగానాలను నిజం చేస్తూ తప్పుకోవడం గమనార్హం. ప్రస్తుతం ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఈ రాజీనామాను ఆమోదిస్తారా? లేదా? అనేది సస్పెన్స్‌గా మారింది.

# తెలంగాణ ఏర్పాటును పవన్ తీవ్రంగా వ్యతిరేకించారు

హైదరాబాద్: హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే ఇక్కడ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును గతంలో పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకించారని మంత్రి పొన్నం గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం ముట్టలేదని పవన్ చెప్పిన విషయాలను ప్రస్తావిస్తూ... అసలు ఏ నైతిక హక్కుతో ఆయన హైదరాబాద్‌లో ఇంత పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. "తెలంగాణ దృష్టి పడితే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతాయి" అంటూ గతంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావాలను తీవ్రంగా గాయపరిచాయని పొన్నం మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై పవన్ సమాధానం చెప్పి తీరాలన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం, ఇక్కడి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ద్వేషాన్ని నింపేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక బీజేపీతో పవన్‌కు ఉన్న 'తెరవెనుక ఒప్పందం' స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ఈ సభ నిజంగా అభివృద్ధి కోసమే అయితే గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో పెట్టుకోవచ్చు కదా... కేవలం హైదరాబాద్‌లోనే ఎందుకు పెడుతున్నారని మంత్రి ప్రశ్నించారు. ఏపీ ప్రజలు పవన్‌కు బాధ్యతాయుతమైన పదవి ఇచ్చారని, తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా... వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి ఆంధ్రప్రదేశ్ సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. పవన్ గనుక క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ప్రజలు ఈ సభను తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించారు.

# అలాగైతే మేం ఎన్నికల్లో పోటీ చేయం

మొదటి పేజి తరువాయి

ఆ పార్టీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసం కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. "రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిచేందుకే రైతు డిస్కం. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని రైతు డిస్కమ్‌కు కనెక్ట్ చేస్తున్నాం. దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఎక్కడాలేని విధంగా రైతు డిస్కంను ఏర్పాటు చేశాం. రైతు డిస్కం ఏర్పాటుతో జవాబుదారీతనం పెరుగుతుంది. ప్రభుత్వానికి అవసరాన్నిబట్టి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటు కలుగుతుంది. బీజేపీ, బీఆర్ఎస్ అబద్ధాల పునాదులపై పార్టీలను బతికించుకోవాలని ప్రయత్నిస్తున్నాయి" అంటూ రేవంత్ దుయ్యబట్టారు. "కిషన్‌రెడ్డికి నేను ఒకటే చెప్పదలుచుకున్నా. వడ్లు కొనంది మీరు.. రైతు పండించిన ప్రతీ గింజను మా ప్రభుత్వం కొంటుంది.

మేం కొంటున్నది ఎంత.. కేంద్రం కొనేది ఎంత?. కేంద్రం ఎంఎస్పీ నిర్ణయించింది కానీ ఒక్క గింజనైనా కొంటున్నారా?. వరి, జొన్న, మొక్కజొన్నలు మొత్తం మా ప్రభుత్వం కొంటుంది. మేం కొన్న మొత్తం పంట కేంద్రం కొనాలి. కేంద్రం కొనకపోవడం వల్లే రాష్ట్రంలో రైతు గోస పడుతున్నాడు. కేంద్రం కొనకపోతే బస్సులు వేసుకుని వెళ్లిన వాళ్ల దగ్గరికే ట్రాక్టర్లు వేసుకుని వెళతాం. జల వివాదాలను రాష్ట్రాలు సమన్వయంతో పరిష్కరించుకోవాలని మోదీ చెప్పారు. కానీ తుమ్మిడిహట్టి కోసం కలిసి మాట్లాడటానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ కోరినా స్పందించడంలేదు" అంటూ రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

రాష్ట్ర రైతాంగానికి 24 గంటలూ నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుందని, ఆ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఎత్తేసేది లేదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచన తమకు లేదని తేల్చిచెప్పారు. అసలు రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలన్న నిబంధన కేంద్రం ఎప్పుడూ పెట్టలేదని చెప్పిన రేవంత్.. ఉచిత విద్యుత్, స్మార్ట్ మీటర్ల విషయంలో బీఆర్ఎస్‌కు సవాల్ చేశారు. ఉచిత విద్యుత్ ఎత్తేసినా, వ్యవసాయానికి మీటర్లు పెట్టినా వచ్చే ఎన్నికల్లో తాము పోటీ చేయబోమని, తాము అలా చేయకపోతే బీఆర్ఎస్ పోటీ నుంచి తప్పుకుంటుందా అని వ్యాఖ్యానించారు.

రేవంత్‌రెడ్డి విలేకరులతో ఇష్టాగోష్టి మాట్లాడారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే.. 'మేం అధికారంలోకి వచ్చేసరికి తెలంగాణలోని డిస్కంలు కుప్పకూలే పరిస్థితిలో ఉన్నాయి. డిస్కంలకు ఇప్పుడు రూ.69,745 కోట్ల అప్పులున్నాయి. అవి బాగుచేయలేనంతగా నిర్వీర్యమయ్యాయి. ఉచిత విద్యుత్ కింద రైతులకిచ్చే కరెంటుకు ఒక్క రూపాయి కూడా గత ప్రభుత్వం డిస్కంలకు చెల్లించలేదు. దీంతో డిస్కంలు అప్పులు చేసి బొగ్గు, విద్యుత్ కొనుగోలు చేసుకోవాల్సి వచ్చేది. ఉద్యోగుల నిర్లక్ష్యం, నిర్వహణా లోపాల కారణంగా ఇతర అవసరాలకు వినియోగించిన విద్యుత్‌ను కూడా ఉచిత విద్యుత్ లెక్కలో రాసేవాళ్లు. వాళ్లు కనీసం ఎప్పుడు ఎంత కరెంటు తీసుకోవాలనే అంచనాలు కూడా వేయలేదు. మేం అధికారంలోకి వచ్చాక డిస్కంలను దారిలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. అందులో భాగంగానే రైతులతో పాటు ప్రభుత్వం గంపగుత్తగా కరెంటును వినియోగించుకునే కేటగిరీని కలిపి ప్రత్యేకంగా రైతు డిస్కం ఏర్పాటు చేశాం. దీనిద్వారా ఎంత విద్యుత్ తీసుకున్నామో, ఎంత సరఫరా చేశామో, నిర్వహణ నష్టాలు ఎంతో, బిల్లులు ఎంత వస్తున్నాయో కచ్చితంగా లెక్క తేలుతుంది. తెలంగాణ రైతాంగం రాత్రిపూట పెద్దగా వ్యవసాయానికి విద్యుత్ వాడదు కాబట్టి ధర తక్కువ ఉన్నప్పుడు కొనుగోలు చేసి ఆ డిస్కం ద్వారా రైతులకు విద్యుత్ ఇస్తాం. అసలు మాకు ఉచిత విద్యుత్ ఎత్తేయాలనే ఆలోచనే లేదు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు కూడా పెట్టబోం. అలా పెట్టేది ఉంటే వచ్చే ఎన్నికల్లో మేం పోటీ చేయబోం. ఒకవేళ మేం పెట్టకపోయినా, ఉచిత విద్యుత్ ఎత్తేయకపోయినా బీఆర్ఎస్ పోటీ చేయకుండా ఉంటుందా? బీఆర్ఎస్ నా సవాల్‌ను స్వీకరించాలి.

# విధ్వంసకర పాలన నుంచి జూన్ 4వ తేదీన ఓటుతో విముక్తి కల్పించారు

మొదటి పేజి తరువాయి

అలాంటి విధ్వంసకర పాలన నుంచి జూన్ 4వ తేదీన ప్రజలు తమ ఓటుతో రాష్ట్రానికి విముక్తి కల్పించారని, ఆ రోజు చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరం గ్రామంలో సోమవారం జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత పాలకులు బటన్ నొక్కి పైశాచిక ఆనందం పొందేవారని, ప్రజల కష్టసుఖాలు తెలుసుకునే ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం ప్రజలతో మమేకమవుతూ, నేరుగా వారి వద్దకే వెళ్లి సేవలు అందిస్తోందని స్పష్టం చేశారు.

పేదలే తొలి ప్రాధాన్యం - పెంచిన పింఛన్లే నిదర్శనం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే పేదల కోసం పనిచేస్తోందని, దానికి పెంచిన పింఛన్లే నిదర్శనమని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ, ఇచ్చిన మాటకు కట్టుబడి తొలి నెల నుంచే పింఛన్లను పెంచి అందిస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను ఒకేసారి రూ.1,000 పెంచి రూ.4,000 చేశామని, దివ్యాంగులకు రూ.6,000కు పెంచామని గుర్తు చేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారికి ఆరోగ్య పింఛన్లను రూ.10,000, రూ.15,000కు పెంచామని వివరించారు. 2024 జూలై నుంచి ఇప్పటివరకు పింఛన్ల రూపంలో రూ.65,887 కోట్లు అందించామని, ఏడాదికి ఈ ఒక్క పథకం కోసమే దాదాపు రూ.32 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఈ నెల రాష్ట్రవ్యాప్తంగా 62.34 లక్షల మందికి రూ.2,729 కోట్లు పంపిణీ చేస్తున్నామని, దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదని అన్నారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి

పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే తన కల అని చంద్రబాబు అన్నారు. కేవలం పింఛన్లే కాకుండా 'తల్లికి వందనం', 'స్త్రీశక్తి', 'అన్నదాత సుఖీభవ' వంటి అనేక పథకాల ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, చేనేతలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గడిచిన 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, తద్వారా 23 లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాకినాడ సమీపంలో రూ.80 వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ, అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వంటివి యువతకు ఉపాధి మార్గాలు చూపుతాయని అన్నారు.

### విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు

పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పాఠశాలల్లో పాఠ్యాంశాలు మారుస్తున్నామని, నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఖరీదైన వైద్యం కోసం ప్రజలు అప్పులపాలు కాకుండా 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' తీసుకువస్తున్నామని ప్రకటించారు. 'సంజీవని' పేరుతో ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందించి, ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తామని తెలిపారు. డాక్టర్ అపాయింట్‌మెంట్లు, ఆరోగ్య సందేహాల నివృత్తి కోసం 'ఏఐ డాక్టర్' సేవలను కూడా అందుబాటులోకి తెస్తామని వివరించారు. రాష్ట్రాన్ని 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్'గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

ప్రాంతీయ అభివృద్ధి.. పోలవరం పూర్తి

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. శ్రీకాకుళం నుంచి ఉమ్మడి తూర్పు గోదావరి వరకు విశాఖ రీజియన్‌గా, పశ్చిమ గోదావరి నుంచి ప్రకాశం వరకు అమరావతి రీజియన్‌గా, తిరుపతి కేంద్రంగా రాయలసీమ రీజియన్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. 2027లో గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తామని, ఆ లోపే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ఎడమ కాలువ పనులను జూలై నాటికి పూర్తి చేసి నీరందిస్తామని చెప్పారు. మత్స్యకారుల కోసం రూ.240 కోట్లతో 200 మెకనైజ్డ్ బోట్లను సబ్సిడీపై అందిస్తామని, అమినాబాద్ ఫిషింగ్ హార్బర్ కోసం రూ.80 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు.

### సుపరిపాలనే ధ్యేయం.. కలిసికట్టుగా ముందుకి

ప్రజలకు నాణ్యమైన పౌరసేవలు అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే 'వాట్సప్ గవర్నెన్స్' ద్వారా పాలనను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని చెప్పారు. '2047 స్వర్ణాంధ్ర విజన్'తో రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పునరుద్ఘాటించారు. ఈ యజ్ఞంలో మిత్రుడు పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీలతో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కాకినాడ జిల్లాలో పౌరసేవలు సంతృప్తికరంగా అందించిన ప్రభుత్వ యంత్రాంగాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

### మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌తో
# ఏపీ మంత్రి నారా లోకేష్ భేటీ

మొదటి పేజి తరువాయి

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సమావేశమయ్యారు. ముంబైలోని వర్షా బంగ్లాలో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. లోకేష్ ఆయనకు తిరుమల శ్రీవారి ప్రతిమ, మంగళగిరి శాలువా బహూకరించగా, ఫడ్నవీస్ గణేశుడి విగ్రహాన్ని అందజేశారు. ఇరు రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక అంశాలు, ఏపీలో పెట్టుబడులు, వ్యాపార అనుకూల విధానాలు, విద్యా సంస్కరణలపై వారు చర్చించుకున్నారు. లోకేష్ తన ముంబై పర్యటనలో, ఎయిర్‌ట్రంక్ సీఈఓ రాబిన్ ఖుదాతో లోకేష్ సమావేశమై విశాఖపట్నం ప్రాధాన్యతను వివరించారు. వైజాగ్‌ను ఐటీ, ఏఐ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే గూగుల్, రిలయన్స్ వంటి సంస్థలు ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. విశాఖలో కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని ఎయిర్‌ట్రంక్‌ను లోకేష్ ప్రత్యేకంగా కోరారు. లోకేష్ ప్రజెంటేషన్, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎయిర్‌ట్రంక్ సీఈఓ సానుకూలంగా స్పందించారు. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు అవకాశాలను తీవ్రంగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ ఐటీ రంగంలోకి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా లోకేష్ ఈ పర్యటనలు చేపడుతున్నారు.

# ప్రైవేట్ సంస్థ కోసం టెండర్ రూల్స్ మార్చారు

మొదటి పేజి తరువాయి

నెట్టేశారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ బోర్డుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 12వ తరగతి డిజిటల్ మూల్యాంకన ప్రక్రియ టెండర్లలో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. ఓ ప్రైవేట్ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలను తుంగలో తొక్కడం వల్లే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ధ్వజమెత్తారు.

### ఒక్క కంపెనీ కోసం?

ఈ వివాదంపై పరిశోధన చేసిన విద్యార్థి సార్థక్ సిద్ధాంత్ నివేదికను రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "మే 2025లో విడుదల చేసిన సీబీఎస్ఈ టెండర్ నిబంధనల ప్రకారం.. ఆన్సర్ షీట్లను ఆటోమేటిక్ రోబోటిక్ స్కానర్లతో కనీసం 300 డీపీఐ స్పష్టతతో స్కాన్ చేయాలి. కానీ ఆగస్టులో మళ్లీ విడుదల చేసిన టెండర్‌లో ఈ రూల్స్ అన్నింటినీ గుట్టుచప్పుడు కాకుండా తొలగించారు" అని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. 'కోఎఫ్ట్ ఎడ్యూటెక్' అనే ఒకే ఒక్క ప్రైవేట్ కంపెనీకి ఈ కాంట్రాక్ట్ కట్టబెట్టడానికే నిబంధనలను మార్చారని ఆరోపించారు.

### మొబైల్ ఫోన్లతో స్కాన్

టెండర్ మార్పుల వల్ల స్కాన్ల క్వాలిటీని 200 డీపీఐకి తగ్గించారని చివరికి సదరు సంస్థ ఆన్సర్ షీట్లను ప్రొఫెషనల్ స్కానర్లతో కాకుండా మొబైల్ ఫోన్లతో స్కాన్ చేసిందని రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఫలితంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో పేజీలు సరిగ్గా కనిపించకపోవడం, బ్లర్‌గా మారడం, కొన్ని పేజీలు పూర్తిగా మాయమవడం వంటి దారుణాలు జరిగాయన్నారు. ఇవన్నీ పొరపాట్లు కావని, ఒక వెండర్‌కు లాభం చేకూర్చడం కోసం చేసిన పక్కా ప్లాన్ అని, ఇది ముమ్మాటికీ పెద్ద మోసమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రధాని మౌనంపై విమర్శలు

దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసిన ఈ భారీ స్కామ్‌పై ప్రధానమంత్రి మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘోర వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

### ఎథికల్ హ్యాకర్ బయటపెట్టిన లోపాలు

మరోవైపు 19 ఏళ్ల ఎథికల్ హ్యాకర్ నిసర్గ అధికారి కూడా ఈ డిజిటల్ మూల్యాంకన పోర్టల్‌లోని భద్రతా లోపాలను స్క్రీన్ షాట్లతో సహా బయటపెట్టారు. ఇంటర్నెట్ ఉన్న ఎవరైనా విద్యార్థుల ఆన్సర్ షీట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అలాగే స్కాన్ చేసిన పేజీలపై మొబైల్ ఫోన్ల నీడలు, మడతలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సార్థక్ సిద్ధాంత్ కూడా ఆధారాలను బయటపెట్టారు. ప్రొఫెషనల్ స్కానర్లు వాడితే ఇలాంటి నీడలు రావడం అసాధ్యమని బోర్డును ప్రశ్నించారు.

# పన్ను చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మొదటి పేజి తరువాయి

కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ రంగాల నుంచి పేరుకుపోయిన పన్ను బకాయిలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య పౌరులు తమ పన్నులను క్రమబద్ధంగా చెల్లిస్తున్నప్పుడు.. పెద్ద పెద్ద పరిశ్రమలు, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు తమ బాధ్యతలను ఎందుకు విస్మరిస్తున్నాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. "సాధారణ ప్రజలు ఎంతో నిజాయతీగా పన్నులు కడుతున్నారు. మరి పరిశ్రమలు, ప్రైవేట్ విద్యాసంస్థలు పంచాయతీలకు చెల్లింపులు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నాయి? ఎందుకు ఎగవేస్తున్నాయి?" అని పవన్ నిలదీశారు. పన్నుల రికవరీ ప్రక్రియలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని ఉపముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. సదరు సంస్థల నుంచి పెండింగ్‌లో ఉన్న అన్ని పన్నులను పూర్తిగా రికవరీ చేయడానికి కఠినమైన విధానాన్ని అవలంబించాలని అధికారులను ఆదేశించారు. వసూళ్ల ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించని డిఫాల్టర్ పరిశ్రమలు, విద్యాసంస్థలపై తక్షణమే అవసరమైన చట్టపరమైన చర్యలను ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేశారు.

### పశ్చిమాసియాలో శాంతికి
# 'భారత్' ఒక్కటే మార్గం

మొదటి పేజి తరువాయి

భారతదేశం అత్యంత కీలకమైన పాత్ర పోషించాల్సి ఉందని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ అభిప్రాయపడ్డారు. వేగంగా ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా, బలమైన వాణిజ్య భాగస్వామిగా భారత్ ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేయగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### ట్రిలియన్ డాలర్ల వ్యాపారానికి వేదిక

ప్రపంచంలోని అన్ని ప్రధాన వాణిజ్య కూటములతో భారత్ చారిత్రాత్మక ఒప్పందాలను కుదుర్చుకుందని రూవెన్ అజర్ గుర్తుచేశారు. "పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిని నెలకొల్పి, తీవ్రవాద శక్తులను అణచివేయగలిగితే.. భారత్ ద్వారా వచ్చే ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, వస్తు రవాణా వల్ల ఇక్కడి దేశాలన్నీ అద్భుతమైన సంపదను, శ్రేయస్సును అనుభవిస్తాయి. అందుకే ఈ ప్రాంత స్థిరత్వంలో ఢిల్లీ పాత్ర ఎంతో కీలకం" అని ఆయన పేర్కొన్నారు.

### భారతీయుల్లో ఇజ్రాయెల్‌పై 'క్రేజీ లవ్'

ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన దౌత్య బంధాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయెల్‌పై విమర్శలు వస్తున్నప్పటికీ.. భారత్ నుంచి మాత్రం తమకు అచంచలమైన ప్రజా మద్దతు లభిస్తోందని చెప్పారు. "భారత్‌లో ఇజ్రాయెల్ పట్ల ఒక అద్భుతమైన క్రేజీ లవ్ ఉంది. ప్రపంచంలో మరే దేశం నుంచి లేనంత మంది ఫాలోవర్లు నాకు ఒక్క భారతదేశం నుంచే ఉన్నారు" అని నెతన్యాహు సంతోషం వ్యక్తం చేశారు.

### పారదర్శకతే లక్ష్యం..
# టీజీపీఎస్సీలో కీలక సంస్కరణలు

హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించే అన్ని నియామక పరీక్షలను ఇకపై కంప్యూటర్ ఆధారిత విధానంలోనే (సీబీటీ) నిర్వహిస్తామని చైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా నియామక ప్రక్రియలో మరింత భద్రత, పారదర్శకత సాధ్యమవుతుందని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "ప్రస్తుత పరిస్థితుల్లో నియామక పరీక్షల నిర్వహణకు కంప్యూటర్ ఆధారిత విధానమే అత్యుత్తమ మార్గం. సంప్రదాయ ఓఎంఆర్ విధానంతో పోలిస్తే ఇది ఎంతో సురక్షితమైనది. పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నపత్రాన్ని సిద్ధం చేసే వెసులుబాటు ఉంటుంది" అని వివరించారు. కమిషన్‌లో అనేక సంస్కరణలు ప్రవేశపెడుతున్నామని, అభ్యర్థుల్లో విశ్వాసం నింపేందుకు సాంకేతికతను వాడుకుంటున్నామని తెలిపారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలివ్వడం సాధ్యం కాదని, అందుకే పోటీ పరీక్షల్లో కొందరికి నిరాశ తప్పదని ఆయన అన్నారు. కమిషన్‌పై వచ్చే నిరాధార విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పారదర్శకతను పెంచే ఉద్దేశంతో ఇకపై ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు.

LGTV
# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్
ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,214 | పేజీలు -12 | మంగళవారం -02 - జూన్ - 2026 | వెల రూ.2/-
PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

# అలాగైతే మేం ఎన్నికల్లో పోటీ చేయం

## ఆ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఎత్తేసేది లేదు

- ★ వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచన తమకు లేదు
- ★ రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలన్న నిబంధన కేంద్రం ఎప్పుడూ పెట్టలేదు
- ★ "కిషన్‌రెడ్డికి నేను ఒకటే చెప్పదలుచుకున్నా. వడ్లు కొనంది మీరు..
- ★ రైతు పండించిన ప్రతీ గింజను మా ప్రభుత్వం కొంటుంది



హైదరాబాద్: మోటర్లకు మీటర్లు పెట్టినా.. రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేసినా మేం ఎన్నికల్లో పోటీ చేయం.. ఒక వేళ మోటర్లకు మీటర్లు పెట్టకపోయినా.. ఉచిత విద్యుత్ కొనసాగించినా ఎన్నికల్లో పోటీ నుంచి బీఆర్ఎస్ తప్పుకుంటుందా? అంటూ ఆ పార్టీకి సీఎం రేవంత్‌రెడ్డి మిగతా 2 లో



## పారదర్శకతే లక్ష్యం..
## టీజీపీఎస్సీలో కీలక సంస్కరణలు

- ●టీజీపీఎస్సీలో ఇకపై అన్ని పరీక్షలు కంప్యూటర్ ఆధారితంగానే
- ●ఓఎంఆర్ కంటే కంప్యూటర్ విధానమే అత్యంత సురక్షితం అన్న చైర్మన్
- ●పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నపత్రం తయారు చేయవచ్చని వెల్లడి
- ●పారదర్శకత కోసం ప్రతి 2-3 నెలలకు మీడియా సమావేశం ఏర్పాటు
- ●అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదని వ్యాఖ్య

## 'సర్'పై అప్రమత్తంగా ఉండాలి



జూన్ 25 నుండి సర్ ప్రారంభమవుతుంది

2లో

"కాంగ్రెస్ పాలనలో పరిశ్రమలకు వారానికి మూడు రోజులు పవర్ హాలిడే ఉండేది
65 సంవత్సరాలలో కాంగ్రెస్ చేయని పని ఆరు నెలల్లో కేసీఆర్ చేసి చూపించారు
24 గంటల పాటు రైతులకు, పరిశ్రమలకు కేసీఆర్ నాణ్యమైన కరెంటు ఇచ్చారు"

## పశ్చిమాసియాలో శాంతికి
# 'భారత్' ఒక్కటే మార్గం



పశ్చిమాసియా స్థిరత్వంలో భారత్‌ది
### కీలక పాత్రన్న ఇజ్రాయెల్ రాయబారి

ఢిల్లీ: భౌగోళిక ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి మిగతా 2 లో

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌తో
# ఏపీ మంత్రి నారా లోకేష్ భేటీ

### ముంబైలో మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌తో నారా లోకేష్ భేటీ

- ▶▶ ఏపీలో పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధిపై చర్చలు
- ▶▶ ఎయిర్‌ట్రంక్ సీఈఓతో సమావేశమై వైజాగ్‌కు ఆహ్వానం
- ▶▶ విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ఎయిర్‌ట్రంక్
- ▶▶ ఏపీకి ఐటీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పర్యటన



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముంబైలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మిగతా 2 లో

# ప్రైవేట్ సంస్థ కోసం టెండర్ రూల్స్ మార్చారు

ఫోన్లతో ఆన్సర్ షీట్ల స్కానింగ్‌..
సీబీఎస్ఈ ఉదంతంపై రాహుల్ గాంధీ నిప్పులు!
మొబైల్ ఫోన్లతో ఆన్సర్ షీట్లను స్కాన్ చేసినట్లు వెల్లడి
పోర్టల్ హ్యాక్ చేసి లోపాలను బయటపెట్టిన ఎథికల్ హ్యాకర్



ఢిల్లీ: మొబైల్ ఫోన్లతో ఆన్సర్ షీట్లను స్కాన్ చేసి దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి మిగతా 2 లో

# తెలంగాణ ఏర్పాటును పవన్ తీవ్రంగా వ్యతిరేకించారు

### ▶▶హైదరాబాద్‌లో జనసేన 'నవనిర్మాణ సభ'

- ▶▶హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం.. క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని డిమాండ్!
- ▶▶హైదరాబాద్‌లోనే పవన్ ఎందుకు సభ పెడుతున్నారని ప్రశ్న



హైదరాబాద్: హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మిగతా 2 లో

## రైతు డిస్కం పేరిట విద్యుత్తు ప్రైవేటీకరణకు కుట్ర: కె.కవిత



- • రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా రైతు డిస్కం ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం'
- • 'ఆరు నెలలుగా రహస్యంగా ఉంచిన రైతు డిస్కం అంశాన్ని ఇప్పుడు బయటపెట్టడం వెనుక పెద్ద వ్యూహమే ఉంది

2లో

## మే నెలలో తిరుమలకు పోటెత్తిన భక్తులు..
# శ్రీవారికి రికార్డు స్థాయి ఆదాయం

మే నెలలో తిరుమల శ్రీవారికి రికార్డు స్థాయి ఆదాయం



2లో

వేసవి సెలవులతో భారీగా తరలివచ్చిన భక్తులు
25 లక్షల మందికి పైగా భక్తులకు స్వామివారి దర్శనం
హుండీ ద్వారా రూ. 120 కోట్లకు పైగా కానుకలు

# పన్ను చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



- ★ పన్నుల ఎగవేత దారులపై పవన్ కల్యాణ్ ఉక్కుపాదం.. డిఫాల్టర్ పరిశ్రమలు, విద్యాసంస్థలే టార్గెట్!
- ★ పరిశ్రమలు, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు ఎందుకు పన్నులు చెల్లించడం లేదని ప్రశ్న

అమరావతి: గ్రామ పంచాయతీల ఆర్థిక బలోపేతం, క్షేత్రస్థాయిలో పన్నుల వసూళ్లను వేగవంతం చేయడంపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. పంచాయతీలకు చెల్లించాల్సిన పన్నులను ఎగవేస్తున్న భారీ పరిశ్రమలు, ప్రైవేట్ విద్యాసంస్థలపై మిగతా 2 లో

## విధ్వంసకర పాలన నుంచి జూన్ 4వ తేదీన
# ఓటుతో విముక్తి కల్పించారు

### చామవరం సభలో చంద్రబాబు

- ➤మీటింగ్ ల నుంచి జనం వెళ్లిపోకుండా కందకాలు తవ్వారు
- ➤తుని నియోజకవర్గం చామవరంలో పేదల సేవలో సభ
- ➤గత ప్రభుత్వంపై విరుచుకుపడిన సీఎం చంద్రబాబు
- ➤నాడు భయానక వాతావరణం ఉండేదని విమర్శలు
- ➤బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేదని వ్యాఖ్యలు
- ➤అది చరిత్రలో నిలిచిపోయే రోజు



అమరావతి: గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భయానక వాతావరణం ఉండేదని, బహిరంగ సభలకు వచ్చిన ప్రజలు మధ్యలో వెళ్లిపోకుండా అడ్డుకోవడానికి ఏకంగా కందకాలు తవ్వి, ఫెన్సింగ్‌లు వేసి నిర్బంధించే దుస్థితి ఉండేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేదని వ్యాఖ్యానించారు. మిగతా 2 లో



2లో

## నీట్ రీ-టెస్ట్‌పై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు.. సీబీటీ పిటిషన్ తిరస్కరణ

- ●నీట్ రీ-టెస్ట్‌ను కంప్యూటర్ విధానంలో నిర్వహించాలన్న పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- ●జూన్ 21న ఓఎంఆర్ పద్ధతిలోనే పరీక్ష యథాతథంగా జరుగుతుందని స్పష్టం
- ●ఈ దశలో మార్పులు చేయడం నిర్వహణాపరంగా కష్టమని కోర్టు వ్యాఖ్య

## నాణ్యమైన బోధనకు గీతం ప్రోత్సాహం

-ఫిజిక్స్ అధ్యాపకుల మూడు రోజుల వృత్తి వికాస శిక్షణ ప్రారంభం



హైదరాబాద్, జూన్ 1 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భౌతికశాస్త్ర ఉపాధ్యాయులను నాణ్యమైన శిక్షణతో ప్రోత్సహించి ఆ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ప్రాంగణంలో ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ (ఐపీఏ) విశాఖపట్నం విభాగం సహకారంతో నిర్వహిస్తున్న మూడు రోజుల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల వృత్తి వికాస శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డీ.ఎస్.రావు మాట్లాడుతూ..భౌతికశాస్త్ర రంగంలోని ప్రముఖ నిపుణుల నుంచి అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, ఆచరణాత్మక అనువర్తనాలను నేర్చుకునే అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమ స్వరూపాన్ని వివరిస్తూ గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా ఉదయం సైద్ధాంతిక చర్చలు, మధ్యాహ్నం ఆచరణాత్మక శిక్షణ నిర్వహించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంత రామకృష్ణ మాట్లాడుతూ..భౌతికశాస్త్రం శాస్త్రీయ జ్ఞానానికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. 'విద్యుదయస్కాంతత్వం, కొన్ని నిజ జీవిత అనువర్తనాలు' అంశంపై తొలి సాంకేతిక సదస్సును నిర్వహించి శాస్త్రీయ ఆవిష్కరణలు, పారిశ్రామిక అనువర్తనాలు, ఆర్థిక విలువపై అవగాహన కల్పించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా విద్యా, పరిశోధనా సౌకర్యాలను పరిచయం చేస్తూ, అంతర్విభాగ పరిశోధనలకు కేంద్రంగా ఉన్న మూర్తి ల్యాబ్స్ విశేషాలను వివరించారు. ఐఐటీ మద్రాసు మాజీ ఆచార్యుడు నటరాజన్, గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ జి.రవికుమార్ తమ అనుభవాలను పంచుకున్నారు. మంగళవారం ఐఐఎస్సీ బెంగళూరు అసోసియేట్ ప్రొఫెసర్ ఆచార్య విభోర్ సింగ్, భాభా అణు పరిశోధనా సంస్థ (బార్క్) మాజీ శాస్త్రవేత్త జి.ఏ.రామారావు ఉపన్యసించనున్నారు. డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం ఈ శిక్షణా కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు.

## ప్రశాంత్ నగర్ కాలనీ అభివృద్ధికి స్ట్రీట్ లైట్ల కోసం వినతి

-డిప్యూటీ కమిషనర్‌కు కాలనీవాసుల విజ్ఞప్తి

-వార్డు సభ్యులు రక్తపు జంగం గౌడ్ బృందం



శేరిలింగంపల్లి, జూన్ 1 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ డివిజన్-104 పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ, కొత్తగూడ విలేజ్, ఉట్ల సత్తయ్య కాలనీ, శ్రీనివాస్ కాలనీ, ఆనంద్ నగర్ కాలనీలలో తగినంత స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు జీహెచ్ఎంసీ సర్కిల్-20 డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. కాలనీలలో రాత్రి వేళలలో సరైన వెలుతురు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రాత్రి సమయంలో ప్రయాణించే టప్పుడు భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. వర్షాకాలంలో చీకటి కారణంగా ప్రమాదాల అవకాశాలు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జాగృతి కాలనీలోని ప్రధాన రహదారిపై ఒక అపార్ట్‌మెంట్ సమీపంలో ప్రతి 45 నుంచి 50 అడుగుల దూరానికి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్న కాలనీవాసులు, అదే తరహాలో తమ కాలనీలలో కూడా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో ప్రజల భద్రతతో పాటు కాలనీల అందం కూడా మెరుగు పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ..ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జీహెచ్ఎంసీ అధికారులు చొరవ చూపుతున్నారని, తమ వినతిని కూడా సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రంపై కాలనీవాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు సంతకాలు చేసి తమ మద్దతు తెలిపారు. భద్రత, సౌకర్యాల కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరిన స్థానికులు ప్రజలు.

## జగద్గిరిగుట్ట వార్డులో కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటన

-"రోజుకు ఒక వార్డు" కార్యక్రమంలో ప్రజా సమస్యలపై అధికారులకు కీలక ఆదేశాలు

-సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన



సైబరాబాద్, జూన్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) చేపట్టిన "రోజుకు ఒక వార్డు" కార్యక్రమంలో భాగంగా కమిషనర్ కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని చింతల్ సర్కిల్ జగద్గిరిగుట్ట వార్డులో జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఇతర అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్థానిక నివాసితులు, ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులు, కాలనీ సంఘాల నాయకులతో సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అనంతరం వార్డులోని పౌర సదుపాయాలు, మౌలిక వసతులు, పారిశుధ్య పరిస్థితులు, అభివృద్ధి పనులను పరిశీలించారు. పర్యటనలో ప్రజలు హెచ్ఎంటీ కాలనీలో దోమల నివారణ చర్యలను మరింత బలోపేతం చేయాలని, పైప్‌లైన్ రోడ్డుపై చెత్త వేయడాన్ని అరికట్టాలని కోరారు. చెత్త సేకరణ వ్యవస్థను మెరుగుపరచడం, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఆలయ ప్రాంగణాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం వంటి అంశాలను ప్రస్తావించారు. వాంబే కాలనీ, రాజీవ్ గృహకల్ప, రాజీవ్ గాంధీ నగర్, సోమయ్య నగర్, జగద్గిరిగుట్ట ప్రాంతాలలో అంతర్గత రహదారుల అభివృద్ధి, మరమ్మతులు చేపట్టాలని నివాసితులు విజ్ఞప్తి చేశారు. బీరప్ప నగర్‌లో ఫుట్‌పాత్ నిర్మాణం, జగద్గిరిగుట్టలో బాక్స్ కల్వర్ట్ ఏర్పాటు, పైప్‌లైన్ రోడ్డుకు మెరుగైన అనుసంధాన రహదారి కల్పించాలని కోరారు. డ్రైనేజీ సమస్యలు, వర్షపు నీటి నిల్వలను తొలగించే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరగా, వాంబే కాలనీలో అదనపు తాగునీటి సౌకర్యాల కోసం ఓవర్‌హెడ్ స్టోరేజ్ ట్యాంక్, పబ్లిక్ ట్యాప్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బతుకమ్మ కుంట అభివృద్ధి, ఫెన్సింగ్ ఏర్పాటు, ఆర్‌జీకే కాలనీ, వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో పార్కుల అభివృద్ధి, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు, కమ్యూనిటీ మౌలిక వసతుల కల్పన, జగద్గిరిగుట్టలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వాంబే కాలనీ, రాజీవ్ గృహకల్ప, రాజీవ్ గాంధీ నగర్, జగద్గిరిగుట్ట ప్రాంతాలలో వీధి దీపాల సమస్యలు, పార్కింగ్ ఇబ్బందులు, ఆక్రమణల తొలగింపు, రహదారి భద్రత మెరుగుదల వంటి అంశాలను ప్రజలు ప్రస్తావించారు. పర్యటన సందర్భంగా ప్రస్తావించిన అన్ని సమస్యలను సంబంధిత శాఖలు పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో నిర్ణీత కాలపరిమితిలో పనులు పూర్తి చేసి పురోగతి నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, క్షేత్రస్థాయిలోనే పరిష్కార చర్యలు చేపట్టడం ద్వారా పౌర సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో "రోజుకు ఒక వార్డు" కార్యక్రమం కొనసాగుతోందని కమిషనర్ తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా లో పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

సోమశిల, నార్లాపూర్, ఉయలవాడ ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించిన

భద్రత, బస, హెలిప్యాడ్, సమీక్షా సమావేశ ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల సందర్శన నిమిత్తం ఈ నెల 4, 5 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపడుతోంది.ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సోమశిల, నార్లాపూర్ ప్రాంతాలతో పాటు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని ఉయాలవాడ ప్రాంతాలను సందర్శించి ముందస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.మొదట సోమశిలలోని హరిత గెస్ట్ హౌస్‌ను సందర్శించిన అధికారులు, ముఖ్యమంత్రి బస చేయనున్న గదులు, సమావేశ మందిరాలు, విశ్రాంతి సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్య ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టుల సమీక్షా సమావేశం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనకు అత్యంత ప్రాధాన్యత ఉన్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. హరిత గెస్ట్ హౌస్ పరిసర ప్రాంతాలు, ప్రవేశ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, సమావేశ ప్రాంగణంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు. పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యమంత్రి హెలికాప్టర్ రాకపోకల దృష్ట్యా ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ స్థలాన్ని కూడా పరిశీలించిన అధికారులు, అక్కడ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకల నిర్వహణకు సంబంధించిన చర్యలపై సూచనలు చేశారు. హెలిప్యాడ్ నుంచి పర్యటన ప్రాంతాలకు వెళ్లే రహదారుల మరమ్మతులు, శుభ్రత పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులను ఆదేశించారు.అనంతరం నార్లాపూర్‌లోని పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్యాకేజీ--3 పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి ఈ పర్యటనలో భాగంగా నార్లాపూర్ రిజర్వాయర్ స్టేజ్--3 పనులను ప్రత్యక్షంగా పరిశీలించనున్న నేపథ్యంలో అక్కడి పనుల పురోగతి, సందర్శన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించారు.పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక సాగునీటి ప్రాజెక్టులలో ఒకటిగా ఉన్నందున, ప్రాజెక్టు పనుల పురోగతికి సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.ఉయాలవాడలో నూతనంగా నిర్మించిన నీటిపారుదల శాఖ కార్యాలయ సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో అక్కడి హెలికాప్టర్ ఏర్పాట్లను కూడా పరిశీలించారు. అనంతరం కుమ్మెర ప్రాంతంలోని పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్‌సీ పార్థసారథి, ఆర్డీఓ బన్సీలాల్, నాగర్‌కర్నూల్ ఆర్డీఓ సురేష్‌బాబు, డీఎస్పీ శ్రీనివాస్, తహసీల్దార్ మాధవి, నాగర్‌కర్నూల్ తహసీల్దార్ తబితా రాణి, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ శ్రీధర్‌తో పాటు పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ఉద్యమ నేతలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆత్మీయ స్వాగతం

-మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన ఉద్యమ నాయకులు



కూకట్‌పల్లి, జూన్ 1 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నేతలు మల్లికార్జున శర్మ, మిద్దెల మల్లారెడ్డి, నిమ్మల రామకృష్ణ గౌడ్‌లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న నాయకులు ఎమ్మెల్యేను కలిసి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు, పార్టీ కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. ఉద్యమ నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన నాయకులను పార్టీ ఎల్లప్పుడూ గౌరవిస్తుందని పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ఇంచార్జిగా ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ..పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న ఉద్యమ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమ నాయకులు మల్లికార్జున శర్మ, మిద్దెల మల్లారెడ్డి, నిమ్మల రామకృష్ణ గౌడ్‌లు ఎమ్మెల్యేతో సమావేశమై పలు అంశాలపై చర్చించి తమ మద్దతు తెలియజేశారు.

## విశిష్ట సేవలకు గుర్తింపుగా ఎస్ఐ మందాడి నరసింహారెడ్డికి ఘన సన్మానం

-సామాజిక సేవలో విశేష కృషి చేసిన మందాడి నరసింహారెడ్డికి కాలనీవాసుల అభినందనలు



శేరిలింగంపల్లి, జూన్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన మందాడి నరసింహారెడ్డిని విద్యానగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని పార్ నంది శ్రీకాంత్ సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పుష్పగుచ్ఛాలు అందజేసి నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు అధికారిగా విధులు నిర్వర్తిస్తూనే విద్యానగర్ కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సేవా కార్యక్రమాలలో ఆయన చురుకుగా పాల్గొంటూ ప్రజల అభిమానాన్ని పొందారు. ప్రజల అవసరాలకు ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సామాజిక ఐక్యత పెంపొందించేందుకు కృషి చేసిన నరసింహారెడ్డి సమాజంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారని పలువురు కొనియాడారు. కాలనీ అభివృద్ధికి సంబంధించిన అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో ఆయన చూపిన నాయకత్వం ప్రశంసనీయమని పేర్కొన్నారు.యువతను సామాజిక సేవ వైపు ప్రోత్సహించడం, ప్రజల మధ్య సత్సంబంధాలను పెంపొందించడం, కాలనీ సంక్షేమం కోసం నిరంతరం శ్రమించడం ఆయన ప్రత్యేకత అని కాలనీవాసులు తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా పూర్తిస్థాయిలో సమాజ సేవకు అంకితమై ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ..మందాడి నరసింహారెడ్డి సేవలు విద్యానగర్ కాలనీకి ఆదర్శప్రాయమని, సమాజం పట్ల ఆయనకున్న అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ కార్యవర్గ సభ్యులు, ప్రముఖులు, కాలనీవాసులు పాల్గొని మందాడి నరసింహారెడ్డికి పదవీ విరమణ సందర్భంగా ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్ నంది శ్రీకాంత్ తో పాటు విద్యానగర్ అసోసియేషన్ సభ్యులు, మాజీ వార్డ్ మెంబర్ సులోచన రెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రతా తనిఖీలను ముమ్మరం చేయాలి జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట జూన్ 1:జిల్లా వ్యాప్తంగా ఆహార భద్రత తనిఖీలను మరింత ముమ్మరం చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆహార వ్యాపార సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవ డంతో పాటు అవసరమైన చోట జరిమానాలు విధించా లని కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ లో తన ఛాంబర్ లో జరిగిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించా రు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్లలో ఆహార భద్రత ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయా లని అధికారులను ఆదేశిం చారు. విద్యార్థులకు అంది స్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానా లపై ప్రత్యేక తనిఖీలు చేపట్టా లని ఆమె సూచించారు.ప్రస్తుతం మామిడి పండ్ల సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో కృత్రిమ పక్వా నికి పాల్పడే వ్యాపా రులపై ప్రత్యేక నిఘా ఉంచా లని అధికారులకు సూచిం చారు. కాల్షియం కార్బైడ్ వంటి నిషేధిత రసాయనాలను ఉపయోగించి పండ్లను పక్వానికి తెచ్చే వారిపై తని ఖీలు నిర్వహించి, నిబంధన ల ప్రకారం చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. మున్సి పల్ అధికారుల సమ న్వయంతో పట్టణంలోని పండ్ల గోదాములను తనిఖీ చేయాలన్నారు. వినియోగ దారులకు సురక్షితమైన పండ్లు అందేలా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా, ఆహార వ్యాపార సంస్థల యజమానులు తప్పనిసరి గా ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొం దాలని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు ప్రతి నెల ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలో లైసెన్స్/రిజిస్ట్రేషన్ మేళా నిర్వహి స్తున్నట్లు ఆమె తెలిపారు. అర్హులైన ఆహార వ్యాపారు లు కార్యాలయాన్ని సంద ర్శించి లైసెన్స్ లేదా రిజిస్ట్రే షన్ కోసం దరఖాస్తు చేసుకో వాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మౌనిక నారాయ ణపేట జిల్లాలో ఆహార భద్ర త అమలు, నిర్వహించిన తనిఖీలు, సేకరించిన నమూ నాలు, ఆహార వ్యాపార సంస్థలపై తీసుకున్న చర్య లు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక గురించి కలెక్టర్‌కు క్లుప్తంగా వివరించారు.అలాగే జిల్లాలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేసేందుకు చేపడుతున్న చర్యలను సమావేశంలో వివరంగా తెలియజేశారు. సమావేశం లో వివిధ శాఖల అధికా రులు, కమిటీ సభ్యులు, సంబంధిత విభాగాల ప్రతి నిధులు జిల్లా ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని నిర్ణయిం చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీను, డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమో హన్, జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ వినీత్



నారాయణపేట జూన్ 1:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు పరి రక్షించేందుకు నారాయణ పేట జిల్లా పోలీసులు విస్తృ త భద్రతా చర్యలు చేపట్టా రు. ముందస్తు భద్రత చర్య ల్లో భాగంగా ఈరోజు నారా యణపేట జిల్లా కేంద్రంలోని ముఖ్య ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్ బృందం, పోలీసు జాగిలాల సహాయంతో సమ గ్ర తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ, బస్టాండ్, ప్రధాన చౌరస్తా, జనసమ్మర్దం అధికంగా ఉండే ప్రాంతాలు మరియు ఇతర ముఖ్య ప్రభు త్వ కార్యాలయాల పరిసరా లను క్షుణ్ణంగా పరిశీలించా రు. పేలుడు పదార్థాలు లేదా ఇతర అనుమానాస్పద వస్తువులు ఉన్నాయా అనే కోణంలో ప్రతి ప్రాంతాన్ని ప్రత్యేక పరికరాలతో తనిఖీ చేశారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ తెలం గాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా, సుర క్షితంగా జరిగేలా జిల్లా పోలీ సు శాఖ అన్ని అవసరమైన చర్యలు చేపట్టిందని తెలి పారు. ప్రజలు కూడా అప్ర మత్తంగా ఉండాలని, ఎక్క డైనా అనుమానాస్పద వస్తు వులు, బ్యాగులు, సంచులు లేదా వాహనాలు కనిపించి నట్లయితే వాటిని తాకకుం డా వెంటనే సమీప పోలీసు అధికారులకు లేదా డయ ల్-100కు సమాచారం అందించాలని సూచించారు.అలాగే ప్రజలు వదంతులను నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచారం చేయవద్దని కోరారు. ప్రజల సహకారంతోనే శాంతిభ ద్రతల పరిరక్షణ సాధ్య మవుతుందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడు కలను అందరూ సంతోషం గా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీలలో బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




నారాయణపేట జూన్ 1:శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ ఆక్ట్, జూన్ నెల 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావే శాలు, ఊరేగింపులు, ధర్నా లు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమా లు, బహిరంగ సభలు, ప్రజ లు గుమ్మిగుడి ఉండే విధం గా కార్యక్రమాలు నిర్వహించ డానికి సన్నాహాలు చేయరా దని తెలిపారు. అనుమతు లు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్ప వని తెలిపారు. ప్రజా జీవనా నికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తి గా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అన వసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపా రు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధ నలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్య క్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసు కునే అనుమతులు తీసుకో వాలని ఎస్పి కోరారు

## పేటలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్




నారాయణపేట జూన్ 1:నారాయణ పేట జిల్లా కేంద్రం లో నిర్మాణాలు పూర్తయిన మూడు ఇందిరమ్మ ఇండ్లను సోమవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ప్రారంభించా రు. పేట మున్సిపాలిటీ పరి ధిలోని 3 వ వార్డులో ఉజ్జెల్లీ నర్సమ్మ, 4 వ వార్డులో వర లక్ష్మి, 9వ వార్డులో దాసరి కమల శ్రీ లకు చెందిన ఇంది రమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పుర చైర్ పర్సన్ కొండాశ్వేతా సత్య యాదవ్ తో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులు కలెక్టర్ తో పాటు అతిథు లను శాలువాతో సన్మానిం చారు. ఈ సందర్భంగా కలె క్టర్ నూతన ఇంటి యజమా నులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటి ప్రవే శం చేసిన వేళ లబ్ధిదారులకు కలిగిన అనుభూతి, వారి పిల్లలు, చదువు, కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, పుర వైస్ చైర్ పర్సన్ మంజుల, వార్డు కౌన్సిలర్లు మహేశ్, గొల్ల రవితేజ యాదవ్, రాజేష్ ఘట్, హౌసింగ్ ఏ ఈ గౌస్, వార్డు ఆఫీసర్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజం నిర్మిద్దాం
## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు




వరంగల్ జిల్లా ప్రతినిధి,(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ ,ప్రపంచ నో టొబాకో డే కార్యక్రమము ఎంజీఎం నర్సింగ్ కళాశాల వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచంలో పొగాకు వాడటం వలన ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి వాటిని అరికట్టే బాధ్యత ప్రతి పౌరుడు అవగాహన చేసుకుని ఆరోగ్యవంతంగా జీవించాలని కోరినారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వివిధ శాఖల సమన్వయంతో పొగాకు వాడడం వలన వచ్చే సమస్యల పైన ప్రజలకు అవగాహన కల్పించడంలో ముందు వరుసలో ఉండాలని తెలిపినారు. ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తాదర్ అహ్మద్ మాట్లాడుతూ పొగాకు వాడేవారు దాని వలన సంభవించే ఆరోగ్య సమస్యలపై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో అవగాహన చేసుకుని దానికి సరి అయిన పరీక్షలు చికిత్సలు చేయించుకోవాలని కోరినారు. మానసిక నిపుణులు డాక్టర్ భరత్ మాట్లాడుతూ డ్రగ్ పదార్థాలు స్మోకింగ్ హ్యాబిట్స్ గుట్కాలు, నమలే వారు ఏదో టైంలో వ్యాధికి గురి అవుతారని తెలిపినారు. వ్యాధిగ్రస్తులు 144 16 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి వైద్యుల సలహా ప్రకారం తగిన చికిత్సలు చేసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని కోరినారు. కార్యక్రమంలో విజయ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంసి ప్రజావాణిలో 60 ఫిర్యాదుల స్వీకరణ
### –సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ట్రాకింగ్ ఐడీలతో చర్యలు



సైబరాబాద్, జూన్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పౌరుల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగవంతంగా పరిష్కరించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 60 ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిష్కారం కోసం సంబంధిత శాఖలకు పంపించారు. ఈ సందర్భంగా పౌరులు టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, ఎన్నికలు, అర్బన్ బయోడైవర్సిటీ, విద్యుత్, ప్రజా సౌకర్యాలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలు, సూచనలు, అభ్యర్థనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆయా శాఖల అధికారులు ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక ట్రాకింగ్ ఐడీ కేటాయించినట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో పారదర్శకత, జవాబు దారీతనం, సమర్థవంతమైన పర్యవేక్షణకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అధికారులకు ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించడం, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవడం, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకోవడం, చేపట్టిన చర్యలపై క్రమం తప్పకుండా పురోగతి నివేదికలు అందించడం, పూర్తిస్థాయి పరిష్కారం జరిగే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించడం వంటి సూచనలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో క్షేత్రస్థాయి తనిఖీలు, శాఖల మధ్య సమన్వయం, వేగవంతమైన చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో సమర్థవంతమైన సేవలందించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ప్రజలు, పరిపాలన మధ్య వారధిగా నిలుస్తూ, స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారం అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

## అండర్ 16 జిల్లా క్రికెట్ జట్టుకు గౌతం ఎన్నిక



నారాయణపేట జూన్ 1:నారాయణ పేట్ జిల్లా అండ ర్ 16 జట్టుకు శ్రీ గీతం పాఠశాల విద్యార్థి గౌతమ్ చంద్ర ఎంపికయ్యాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి ఎంపిక లో భాగంలో ఈ నేల 4 వ తేదీ నుండి 9 వ తేది వరకు జరిగే ఉమ్మడి జిల్లాల టోర్నమెంట్ లో గౌతమ్ ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమా న్యం హర్షం వ్యక్తం చేశారు. తన అసమాన ప్రతిభ తో అద్భుతంగా రాణిస్తున్న గౌతమ్ చంద్ర జిల్లా నుండి రాష్ట్ర స్థాయి కి ఎదిగిన గౌతమ్ ను జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి గారు,పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## అగ్నివీరులను సన్మానించిన బీజేపీ నాయకులు



నారాయణపేట జూన్ 1:కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అగ్నిపత్ పథకం ద్వారా అగ్నివీర్ లో భారత సాయు ధ దళం ఆర్మీ కి మాగనూరు మండల కేంద్రానికి చెందిన ముగ్గురు యువకులు చాకలి గోపి. దండు రాకి. కురువ బాలకృష్ణ. ఏంపిక అయ్యా రు. వారిని సోమవారం బిజెపి నాయకులు శాలువా తో సన్మానం చేసి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్య దర్శి అశోక్ గౌడ్ మాట్లాడు తూ దేశ సేవ చేయుటకు యువకులు ముందుకు రావ డం చాలా గొప్ప విషయం అని అన్నారు. దేశ రక్షణ కు మా గ్రామ యువకులు వెళ్ల డం గ్రామానికే గర్వకారణం అని తెలిపారు. భవిష్యత్తులో ఈ ఉద్యోగం పూర్తి అయిన తర్వాత భారత సైన్యంలోనే ఇంకా గొప్ప ఉద్యోగం పొందు టకు కృషి చేయాలని సు చించారు. ఈ కార్యక్రమంలో కే కృష్ణయ్య గారు వార్డ్ మెంబర్ పార్టీ మీద భరత్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజావాణికి 148 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 01 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 148 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మల్లికార్జున శర్మ, పొట్ట నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో
### – ఉద్యమకారులకు ఘన సన్మానం
### –రాబోయే ఎన్నికలలో కలిసికట్టుగా పనిచేయాలని తీర్మానం





శేరిలింగంపల్లి, జూన్ 1 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ ఉద్యమకారులందరూ ఐక్యంగా ముందుకు సాగుతూ, రాబోయే ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నిర్ణయించారు. శేరిలింగంపల్లి డివిజన్‌కు చెందిన యువ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్, సీనియర్ నాయకుడు మల్లికార్జున శర్మల సంయుక్త ఆధ్వర్యంలో లింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్‌లోని శ్రీకరణ్ బ్యాంకెట్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మెమెంటోలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసి, కష్టనష్టాలను భరించిన ఉద్యమకారులకు ఇప్పటికీ తగిన గుర్తింపు, న్యాయం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల స్వరాష్ట్ర పాలనలోనూ ఉద్యమకారుల ఆశలు పూర్తిగా నెరవేరలేదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం సైతం అంగీకరించిందని గుర్తు చేశారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న ఉద్యమ కారులకు భవిష్యత్తులో తగిన అవకాశాలు కల్పిస్తారనే విశ్వాసం తమకు ఉందని తెలిపారు. రాబోయే ఎన్నికలలో పార్టీ టికెట్ ఎవరికి వచ్చినా అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు సామ వెంకట్ రెడ్డి, కే.శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం యాదవ్, వెంకట్ యాదవ్, మల్లారెడ్డి, నగేశ్, విజయలక్ష్మి పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొబ్బ నవత రెడ్డి, మమత, రోజా, సతీష్ ఎర్రబెల్లి, శ్రీనివాస్ గౌడ్, కార్తిక్, విజయ్ రెడ్డి, సంతోష్ నాయుడు, టి. సంతోష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విదేశీ విద్యా పథకానికి మైనార్టీ విద్యార్థుల దరఖాస్తులు

నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 1 : ఈ విద్యా సంవత్సరానికి స్ప్రింగ్ సీజన్ –2026 కు గాను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే మైనారిటీ విద్యార్థులకు (ముస్లీం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, బుద్దిస్టులు మరియు పార్శీలు) ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం క్రింద దరఖాస్తులు ఆహ్వానించనైనది. డిగ్రి లో 60% మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు మరియు పీజీ లో 60% మార్కులు వచ్చి పి. హెచ్.డి (గ్రాణ) చేయాలనుకునే వారు మాత్రమే అర్హులు. ఈ పథకం ద్వారా లబ్ది పొందు విద్యార్థులు స్ప్రింగ్ సీజన్ –2026 (1 జూన్ 2026 నుండి 30 జూన్ 2026 ) వరకు ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండవలెను. పైన చూపబడిన అర్హతలు ఉన్న విద్యార్తులు ధృవపత్రములతో ఆన్ లైన్ ద్వారా చేయుటకు జూన్ 1 వ తేదీ నుండి జూన్ .30 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోని జూన్ 31లోపు దరఖాస్తులను అందజేయగలరని నిజామాబాదు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి కె.కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరములకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము, నిజామాబాద్ జిల్లా, కొత్త కలెక్ట్ రేట్ 2వ అంతస్తు రూమ్ నెం.221 నందు ఫోన్ నెం: 9700351786 కు సంప్రదించ వలసినదిగా కోరారు. దరఖాస్తులు ఆన్ లైన్ చేయుటకు వెబ్ సైట్ ఌఌఌ.వశ్రీఖఅస్త్రుఖుఖవజ్ఞుఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ ను ఉపయోగించుకోవాలని,ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని తెలిపారు.

## ప్రపంచ తెలుగు మహా సభలకు సాగంటి కి ఆహ్వానం..



హనుమకొండ టౌన్, జూన్01(లోకల్ గైడ్ న్యూస్) :రాజమండ్రి ఆంధ్రప్రదేశ్ లో ఈ నెల 6,7 తేదీలలో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరగబోయే 7 వ ప్రపంచ తెలుగు మహా సభలకు హనుమకొండకు చెందిన ప్రముఖ చిత్రకారిణి, కవయిత్రి, విద్యావేత్త, సామాజిక వేత్త ఐన డాక్టర్ మంజుల సాగంటికి ఆహ్వానం అందింది... ఈ మేరకు ఆమె కుంచె నుండి జాలు వారిన చిత్రాలు ప్రదర్శన లో పాలు పంచుకోబోతున్నాయని అలాగే తనకు ఉన్న తెలుగు పట్ల ఉన్న అమితమైన అభిమానం తో రాసుకున్న తన కవితలు వినిపించనున్నారని ఈ అవకాశం రావడం తనకు సంతోషాన్ని కలిగించిందని, ఈ సందర్భంగా నిర్వాహకులు కత్తిమండ ప్రతాప్, ఈశ్వరు కు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్' ఖమ్మం'ఏఎస్సై ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీవివిధ పోలీస్ స్టేషన్ లలో హెడ్ కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్) గా ఉద్యోగన్నతి పొందిన నలుగురు పోలీస్ అధికారులు ూఎ.దొరసాని, ఎన్.శ్రీనివాసరాజు,.ఆదినారాయణ, జి.నాగేశ్వరరావు లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారు మహబూబాబాద్ జిల్లా కు బదిలీపై వెళ్ళనున్నారు.

## నిరుపేద కుటుంబాల అంతిమ సంస్కారాల కోసం ప్రత్యేక వసతుల ఏర్పాటుకు చర్యలు
### పద్మాక్షి శివ ముక్తి ధామ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే ,కూడా చైర్మన్,కలెక్టర్..



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్01(లోకల్ గైడ్ న్యూస్):సోమవారం ఉదయం శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ కు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి జీవనోపాధి కోసం వరంగల్ మహానగరానికి వచ్చి కిరాయి ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోయిన సమయంలో అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సమస్యగా గుర్తించిన అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ అనిత రెడ్డి విషయాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సమస్యను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సోమవారం రోజున



ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కూడా సంబంధిత అధికారులతో కలిసి పద్మాక్షి శివ ముక్తి ధామ్ స్థలాన్ని పరిశీలించారు. నిరుపేదలు, వలస కార్మిక కుటుంబాలు తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పుల్లూరి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, ప్రముఖ సామాజిక సేవావేత్త అనిత రెడ్డి, పలువురు స్వచ్ఛంద సేవకులు పాల్గొని తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ వసతులు అందుబాటులోకి వస్తే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఊరట కలుగుతుందని, తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు
## మాట ఇచ్చి చేతల్లో చూపుతున్నాం
## బిఆర్ఎస్ పదేళ్ల హయాంలో పేదలకు అన్యాయం

### త్వరలోనే రెండో దశ ఇండ్ల మంజూరు
### ఇండ్లకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం దేశంలో తెలంగాణ లోనే అమలు
### తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 01 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్లను అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఇండ్లు మంజూరి చేయకుండా పేదలు అన్యాయానికి గురయ్యారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన అందరికీ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం చేతల్లో చూపే



ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. ఈ జూన్ మాసంలో రెండవ దశ ఇండ్ల మంజూరు జరుగుతుందని తెలిపారు. ప్రతినియోగ వర్గానికి 1500 నుండి 2000 లోపు వచ్చే ఇండ్లను అర్హులైన అందరికీ మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణాలకు లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించిన ఘనత దేశంలో ఒక్క రేవంత రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా పేదలు, రైతుల పక్షపాతి అని చెప్పారు. అలాగే, గతంలో ఇందిరమ్మ ఇండ్లు అసంపూర్తిగా నిర్మించుకున్న వారికి, స్లాబ్ వేసుకొని వారికి కొత్తగా అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు, మరోవైపు గ్రామ గ్రామాన అభివృద్ధి పనులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో దూసుకు వెళ్తోందని విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం రూరల్ గ్రామాల్లో 770 ఇండ్లు మంజూరు కాగా 200 ఇండ్లు నిర్మాణాలు ప్రారంభించకపోవడంతో అధికారులు రద్దు చేశారని చెప్పారు. ఇందులో 140 నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగిలిన వాటిలో 90 శాతం పూర్తికా వస్తున్నాయని చెప్పారు. నెలన్నర రోజుల్లోగా అన్ని ఇండ్లకు ప్రారంభోత్సవాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,పలు గ్రామాల సర్పంచ్ లు, వార్డు సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు హౌసింగ్ డీఈఈ,ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కౌన్సిలర్ కల్పన రఘు



నారాయణపేట జూన్ 1:కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి అవాస్ యోజ న, రాష్ట్ర ప్రభుత్వం సంయు క్తంగా చేపడుతున్న ఇళ్ల నిర్మాణంలో భాగంగా సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని 17వ వార్డులో నిర్మించిన ఇంటిని వార్డు కౌన్సిలర్ కర్రె కల్పన రఘురామయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని తెలి పారు.రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదవారికి దరఖాస్తు చేసుకోవడానికి మరో అవ కాశం ఇవ్వాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ఏ ఈ గౌస్ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామయ్య గౌడ్, లబ్ధి దారు యూనిస్ మూస కుటుంబ సభ్యులు, మున్సి పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ట్ప జావాణికి 23.ఫిర్యాదులు.



నారాయణపేట జూన్ 1:ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదుల ను సత్వరమే పరిష్కరించా లని కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మంది రంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమా నికి 23 ఫిర్యాదులు అందా యి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో డి .ఆర్.ఓ. రాజే శ్వరి,వివిధ శాఖల అధికా రులు తదితరులు పాల్గొ న్నారు.

## అగ్నివీర్ లను సన్మానించిన సిపిఎం నాయకులు



నారాయణపేట జూన్ 1:మాగనూరు మండల కేంద్రం లో మాగనూర్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకు లు చాకలి గోపాల్, కురువ బాలకృష్ణ, దండు రాకేష్ ఇండియన్ ఆర్మీ, అగ్నివీర్ కు ఎన్నికైన సందర్భంగా సోమ వారం మాగనూరు గ్రామ హైస్కూల్లో సిపిఎం నాయకుల ఆధ్వ ర్యంలో ఘనంగా సన్.ఆశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పుం జానూర్ ఆంజనేయులు, భరత్ కుమార్. బాలు, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు

## పేట మండలంలో జోరుగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభో త్సవాలు



నారాయణపేట జూన్ 1:నారాయణ పేట మండలంలో సోమవారం శాసనసభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు,తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నారాయణ పేట మండలం లో నూతనం గా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, నారాయణ పేట శాసనసభ్యులు పి ఏ మాధవ రెడ్డి ప్రారంబించారు.మండలంలో జలాల్ పూర్,భీరంకొండ,లక్ష్మీపూర్,కొల్లంపల్లి,అనుత్వర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంబించారు .ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, ఉప సర్పంచు లు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గౌస్, మాజీ ఎంపీటీ జనార్దన్ గౌడ్, కొల్లంపల్లి,బోయినపల్లి మార్కెట్ డైరెక్టర్ వెంకటయ్య కార్యక్రమం లో జలాల్ పూర్ సర్పంచ్ ఉపసర్పంచ్ మధుసూదన్రెడ్డి,మహాలింగప్ప భైరంకొండ సర్పంచ్ రాధిక సిద్ధిరామ్ రెడ్డి, లక్మీపూర్ సర్పంచ్ మమతా, బోయినపల్లి తండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,చిన్న జట్రం సర్పంచ్ నడిమింటి జ్యోతి నగేష్, అంత్వర్ సర్పంచ్ రమనిక కొల్లంపల్లి సర్పంచ్ మణెమ్మ ,మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 1:ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ



సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌తో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి దరఖాస్తులు సమర్పిస్తున్నారని, వాటిని అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 126 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగరాజమ్మ, ఎస్‌డీసీలు వరలక్ష్మి, సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్‌లో కృత్రిమ మేధస్సు, జీవన నైపుణ్యాల శిక్షణ విజయవంతం




సిద్దిపేట జిల్లా ప్రతినిధి( లోకల్ గైడ్) జూన్ 1: సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన కృత్రిమ మేధస్సు, జీవన నైపుణ్యాల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్, సిబ్బంది హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మార్గదర్శనం చేసిన జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే విద్యార్థుల కోసం టీ, అల్పాహారం ఏర్పాటు చేసి సహకరించిన దాత మురంశెట్టి రాములు సేవలను కొనియాడారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేసిన శిక్షకులను అభినందించారు. కార్యక్రమ నిర్వహణలో సహకరించిన వార్డు కౌన్సిలర్ ఎల్లం యాదవ్, వార్డు అధికారి స్వర్ణలత, మున్సిపల్ ఇంజనీర్ పృథ్వీకి కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా మూడు రోజుల పాటు క్రమశిక్షణతో, ఆసక్తితో శిక్షణలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులందరినీ అభినందించారు. వారు ఈ శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలు భవిష్యత్తులో విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగపడతాయని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో భాగమైన ప్రతి ఒక్కరికీ సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్, సిబ్బంది తరఫున శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## గిరిజన దర్బార్‌లో స్వీకరించిన ప్రతి అర్జీకి న్యాయం చేస్తాం : ఐటీడీఏ పీవో బీ రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ :సుదూర ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి గిరిజన దర్బార్‌లో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. పోడు భూముల పట్టాలలో పేర్ల మార్పు, రైతుబంధు రుణాలు, భూ సమస్యలు, వ్యవసాయ అవసరాలకు విద్యుత్, బోర్లు, మోటార్లు, మంచినీటి సౌకర్యాలు, మత్స్యకార సొసైటీల ఏర్పాటు, వైద్య సహాయం, స్వయం ఉపాధి శిక్షణలు, గురుకుల పాఠశాలల్లో సీట్లు, సోలార్ విద్యుత్ సౌకర్యాలు తదితర అంశాలపై గిరిజనులు వినతిపత్రాలు సమర్పించారు. గిరిజన దర్బార్‌లో అందిన అన్ని అర్జీలను ఆన్‌లైన్‌లో ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు చేపడతామని పీవో రాహుల్ తెలిపారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు ఈటల రాజేందర్‌పై దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం

–దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి..ముదిరాజ్ చైతన్య వేదిక




శేరిలింగంపల్లి, జూన్ 1 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై ఉద్దేశపూర్వకంగా పోస్టర్లు ఏర్పాటు చేయడం, సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం చేయడాన్ని ముదిరాజ్ చైతన్య వేదిక తీవ్రంగా ఖండించింది. బీసీ నాయకులు ప్రజలలో ఆదరణ పొందుతూ ఎదుగుతున్న సమయంలో కొందరు వ్యక్తులు అసహనానికి గురై, బీసీ సామాజిక వర్గాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని వేదిక నాయకులు పేర్కొన్నారు. ఈటల రాజేందర్‌కు ప్రజలలో పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక, ఆయన ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు కుట్రపూరితంగా పోస్టర్లు ఏర్పాటు చేసి, సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ చైతన్య వేదిక నాయకులు మాట్లాడుతూ.. నిజాయితీ గల నాయకుడిపై బురదజల్లే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితులలోను సహించ బోమని స్పష్టం చేశారు. ఈటల రాజేందర్ తమ నాయకుడని, ఆయనకు అండగా నిలుస్తామని ప్రకటించారు. ఈ దుష్ప్రచారానికి పాల్పడిన వ్యక్తులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పోస్టర్లు ఏర్పాటు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి. సామాజిక మాధ్యమాల ద్వారా అసత్య ప్రచారం చేసిన వారిపై సైబర్ నేరాల కింద చర్యలు చేపట్టాలి. బీసీ సమాజానికి చెందిన సీనియర్ నాయకులను వ్యక్తిగతంగా అవమానించే సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలి. ఈటల రాజేందర్‌పై జరుగుతున్న అపప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, సామాజిక ఐక్యతను కాపాడాలని ముదిరాజ్ చైతన్య వేదిక పిలుపునిచ్చింది.

## జూన్ 12 వరకు పర్యావరణ పరిరక్షణ ప్రత్యేక కార్యక్రమాలు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 1:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జూన్ 1 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా అటవీశాఖ అధికారి పద్మజారాణి కలిసి ఆవిష్క రించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు అటవీశాఖ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అటవీశాఖ అధికారులు అడవులు, వన్యప్రాణుల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిన కలెక్టర్, జూన్ 5న జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, డీఆర్ఓ నాగరాజమ్మ, అటవీశాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



నారాయణపేట జూన్ 1:నారాయణపేట్ జిల్లాలో మైనర్ బాలిక మృతి చెంద డం అత్యంత బాధాకరమైన సంఘటన అని టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆమె మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ ఘటనకు కారణమైన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసు కుని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభు త్వాన్ని, పోలీసు అధికారుల ను డిమాండ్ చేశారు. దర్యాప్తును వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి నిజానిజాలను వెలికితీయా లని కోరారు.బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం, రక్షణ, న్యాయం అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేశారు.

## మొదలైన దళిత క్రైస్తవుల శాంతియుత ర్యాలీ

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో దళిత క్రైస్తవ శాంతియుత ర్యాలీ ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాలు, దళిత క్రైస్తవులు, ఎస్సీ సామాజిక వర్గాల, ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ అంబేద్కర్ చౌక్, కృష్ణవేణి చౌక్, కొత్త బస్టాండ్ పాత బస్టాండు మరియు రాజీవ్ మార్గ్ మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేపట్టారు.

## జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం"పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మానోపాడు నందు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.




పొగాకు ఒక స్లో పాయిజన్ . సిగరెట్, బీడీ, గుట్కా, ఖైనీ, జర్దా వాడటం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్, గుండెపోటు, పక్షవాతం, బీపీ, షుగర్ వంటి అసాంక్రమిక వ్యాధులు వస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం పొగాకు వల్ల ప్రతి 6 సెకన్లకు ఒకరు చనిపోతున్నారు. 2003 చట్టం ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నేరం. పాఠశాలలు, కళాశాలలకు 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు అమ్మితే జరిమానా, జైలు శిక్ష ఉంటుంది సందర్భంగా తెలిపారు .పొగాకు అలవాటు మానాలనుకునే వారు్రాఎజ మనోపాడు నందు ఏర్పాటు చేసిన కౌన్సెలింగ్ సెంటర్‌ను సంప్రదించాలి. టోల్ ఫ్రీ నంబర్ 104 కు ఫోన్ చేసినా సలహాలు పొందవచ్చు. మీ ఆరోగ్యం, మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. ఈ రోజే పొగాకును వదిలేయండి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్సిడి , సూపర్‌వైజర్, మీనా, ాాచీవీ లు, ాూానాూ కార్యకర్తలు, గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, పాఠశాల విద్యార్థులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం గ్రామ వీధుల్లో "పొగాకు వద్దు – ఆరోగ్యమే ముద్దు" అంటూ ర్యాలీ నిర్వహించారు. మనో పాడు గ్రామాన్ని "పొగాకు రహిత గ్రామం"గా తీర్చిదిద్దుతామని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిగా వరగంటి శాస్త్రి బాధ్యతల స్వీకరణ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 1:జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా నియమితులైన వరగంటి శాస్త్రి బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె. హైమావతిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.పదవీ విరమణ పొందిన మాజీ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి స్థానంలో వరగంటి శాస్త్రి బాధ్యతలు చేపట్టారు. ఆయన హైదరాబాద్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయం నుంచి బదిలీపై సిద్దిపేట జిల్లాకు వచ్చారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వరగంటి శాస్త్రికి విద్యాశాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## డా. రసమయి బాలకిషన్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: బీఆర్ఎస్ నాయకులు



బెజ్జంకి (లోకల్ గైడ్) జూన్ 1:బెజ్జంకి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కిష్టయ్య మాట్లాడుతూ, ప్రజా సమస్యలను తెలుసుకోవడం, రైతుల కష్టనష్టాలను ప్రత్యక్షంగా పరిశీలించడం కోసమే డా. రసమయి బాలకిషన్ వ్యవసాయ మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నారని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు.అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, జిల్లా యంత్రాంగం ద్వారా నష్టాలను అంచనా వేసి తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డా. రసమయి బాలకిషన్‌పై నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు చేస్తే బీఆర్ఎస్ పార్టీ సహించదని హెచ్చరించారు.పట్టణ అధ్యక్షుడు నరేష్ పటేల్ మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న డా. రసమయి బాలకిషన్‌ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు.యువజన నాయకుడు సుదర్శన్ మాట్లాడుతూ, పంట కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను తెలుసుకోవడంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఎందుకు విఫలమవుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఉపసర్పంచ్ మండల అధ్యక్షుడు బాల నర్సు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తమ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సవాల్ విసిరారు.ఈ సమావేశంలో దుర్గ సుదర్శన్, పొట్లపల్లి శివ, బాలబాబు, మహంకాళి బాబు, వెంకటేష్, ఎల రాజేందర్, మాసం బాబు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి



మాస్ లైన్ జిల్లా నాయకుడుకె. కాశీనాథ్

నారాయణపేట జూన్ 1:నారాయణపేట జిల్లా కేంద్రం లో చోటుచేసుకున్న మైనర్ బాలిక అశ్విని ఆత్మహత్య ఘటన అత్యంత విషాదకర మైనది, బాధాకరమైనది ఆందోళన కలిగించేదిగా ఉందని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కె. కాశీనాథ్ పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో సమగ్ర విచా రణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని ఆయన డిమాండ్ చేశారు.బాలిక కుటుంబ సభ్యులు, బంధు వులు, స్థానికులు చేస్తున్న ఆరోపణల ప్రకారం ప్రేమ పేరుతో మోసపోయిన కారణంగా తీవ్ర మనోవేదన కు గురైన మైనర్ బాలిక ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. ఈ ఘట నకు సంబంధించి పోలీసులు నిష్పాక్షికంగా, పారదర్శకంగా దర్యాప్తు నిర్వహించి, ఎవరి ప్రమేయమైనా ఉన్నట్లు తేలితే వారిపై సంబంధిత చట్టాల కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మైనర్ బాలికల భద్రత, గౌర వం, విద్య భవిష్యత్తును కాపాడటం సమాజం, ప్రభు త్వం పోలీసు వ్యవస్థ బాధ్యత అన్నారు. బాలికల ను మోసం చేయడం, వేధిం చడం, బెదిరించడం లేదా మానసిక ఒత్తిడికి గురిచేయ డం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరా దన్నారు. బాధిత కుటుంబా నికి న్యాయం జరిగేలా వేగ వంతమైన దర్యాప్తు చేపట్టి, అవసరమైన మానసిక సహా యాన్ని అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచ రణ రూపొందించాలని, విద్యాసంస్థలు, ప్రజా ప్రదే శాలు, గ్రామాలు, పట్టణాల్లో మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరా రు. యువతలో విద్యార్థుల్లో చట్టాలపై, మహిళల గౌరవం భద్రతపై అవగాహన కార్యక్ర మాలు విస్తృతంగా నిర్వహిం చాలని సూచించారు.మహిళలు, బాలికలపై నేరా లకు పాల్పడే వారిపై కఠిన శిక్షలు అమలు చేయడం ద్వారా మాత్రమే ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేయ గలమని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం, పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి బాధిత కుటుం బానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వేలేరు నుండి హైదరాబాద్ కొత్త బస్సు సర్వీస్ ను ప్రారభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో,జూన్01(లోకల్ గైడ్ న్యూస్):వేలేరు నుండి హైదరాబాద్ వెళ్లే కొత్త ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీస్ కు వేలేరు మండల కేంద్రంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కొత్త బస్సు సర్వీస్ వేలేరులో ఉదయం 4:00గంటలకు బయలుదేరి కమ్మరిపేట, బండ తండా, నారాయణగిరి, ముప్పారం, సాయిపేట, క్యాతంపల్లి, పెద్దపెండ్యాల,



కరుణాపురం మీదుగా సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ కు ఉదయం 8:00 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి సాయంత్రం 04:00 గంటలకు సికింద్రాబాద్ నుండి బయలుదేరి రాత్రి 08:00 గంటలకు వేలేరు కు చేరుకుంటుందని తెలిపారు. ప్రయాణికులు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఎక్స్ ప్రెస్ సర్వీస్ ద్వారా మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని పొందవచ్చని అన్నారు. జూన్ 2నుండి వేలేరు వరకు వచ్చే బస్సులను గొల్లకిష్టంపల్లి వరకు పొడిగించునున్నట్లు ప్రకటించారు. ఈ బస్సు సర్వీస్ వెళ్లే ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్, వేలేరు, ధర్మసాగర్ మండలాల సర్పంచులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హిస్టరీ బుక్ కమిటీలో లెక్చరర్ తమ్మిశెట్టి

### -కారేపల్లి కాలేజీ చరిత్ర లెక్చరర్ కు దక్కిన అరుదైన గౌరవం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 1 : కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకులు తమ్మిశెట్టి శ్రీనివాస్ రాష్ట్రస్థాయి హిస్టరీ టెక్ట్ బుక్ కమిటీ లో సెలెక్ట్ అయ్యారు. కమిటీలో 9 మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు ఉండగా తమ్మిశెట్టి శ్రీనివాస్ ఒక్కరే కమిటీలో ఏకైక అధ్యాపకులు. ఐదేళ్లపాటు ఉండే ఈ కమిటీలో గత ఐదేళ్ల కాలం కమిటీలో కూడా ఉన్నారు. ఇంటర్ ఫస్టియర్ హిస్టరీ బుక్ లో 12 వ లెసన్ జాతీయోద్యమం లెక్చరర్ శ్రీనివాస్ రాసిందే.దీంతో పాటు సిలబస్ కమిటీలో కూడా హిస్టరీ అధ్యాపకునికి స్థానం లభించింది. ఈ సందర్భంగా తమ్మిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నా ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయి హిస్టరీ బుక్ కమిటీలో అవకాశం కల్పించిన గత ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య, ప్రస్తుత కమిషనర్ అభిలాష్ అభినవ్, తెలుగు అకాడమీ డైరెక్టర్ వెంకటేశం కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి కమిటీ లో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ హిస్టరీ లెక్చరర్ ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదల కోసం సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి యత్నం -- బెజ్జంకి పోలీసుల అడ్డంకి, అరెస్టులు




బెజ్జంకి (లోకల్ గైడ్) జూన్ 1:మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 1న నిర్వహించిన ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని బెజ్జంకి పోలీసులు అడ్డుకొని పలువురు మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, బేగంపేట మాజీ సర్పంచ్ చింతలపల్లి సంజీవరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు చేపట్టి అప్పుల పాలైన మాజీ సర్పంచుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా, కొత్త సర్పంచులు బాధ్యతలు స్వీకరించి ఆరు నెలలు పూర్తయినా ఇప్పటికీ పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు.గ్రామాలను అభివృద్ధి చేసిన మాజీ సర్పంచులు తమ సొంత నిధులతో పనులు చేసి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన సుమారు రూ.1,200 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వందల కోట్ల రూపాయల బకాయిలు ఉండగా కేవలం రూ.153 కోట్లు మాత్రమే విడుదల చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం సరైంది కాదన్నారు.గ్రామాభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన మాజీ సర్పంచులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు.అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరని, పెండింగ్ బిల్లులు పూర్తిగా విడుదల చేసే వరకు మాజీ సర్పంచుల పోరాటం కొనసాగుతుందని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దాచారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్, అలువాల స్వామి,వంకాయల నరేష్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి..... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



లోకల్ గైడ్' ఖమ్మంప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ఖమ్మం, ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన కన్నేటీ రంగయ్య ముచ్చర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 255, 262లో ఆరు ఎకరాల 20 గుంటలు వ్యవసాయ సాగు భూమి ఉందని, ఈ పొలంలోకి వెళ్ళుటకు దారి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామానికి చెందిన ఎం.వెన్నెల తనకు తల్లి తండ్రులు లేరని, 10వ తరగతి ఉత్తీర్ణత 493 మార్కులతో సాధించడం జరిగిందని, తనకు ఎం.పి.హెచ్.డబ్ల్యూ లో సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.సి.ఓ బీసీ సంక్షేమ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికులకు అందించే ప్రసూతి ఆర్థిక సహాయం తనకు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లేబర్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్...

లోకల్ గైడ్' ఖమ్మంఅర్థరాత్రి రోడ్లపై హద్దుమీరి ప్రవర్తించిన యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదురాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీ గెలుచుకున్న ఆనందంలో ఖమ్మం నగరంలో అర్థరాత్రి రోడ్లపై హద్దుమీరి ప్రవర్తించిన యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకునట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.గత రాత్రి ఖమ్మం జడ్పీ సెంటర్లో కొంతమంది యువకులు రోడ్లపైకి వచ్చి మోటార్ సైకిల్ పై త్రిబుల్ రైడింగ్, విన్యాసాలు చేస్తూ చక్కర్లు కొడుతూ సైలెన్సర్ల మోతతో రోడ్లపై వెళ్లే ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం కలిగించి టపాసులు కాలుస్తూ ప్రజలకు భయాందోళన గురి చేసిన ఏడుగురు యువకుల పై సిటీ పోలీస్ పబ్లిక్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి ఐదు మోటర్ సైకిల్ లను సీజ్ చేసినట్లు తెలిపారు. పుట్టినరోజు పేరిట, పార్టీలు చేసుకుంటూ అర్ధరాత్రి సమయాల్లో నగరంలో తాగి రోడ్లపై ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కేసులు నమోదు చేయడం తప్పవని అన్నారు. చదువుకునే యువత కేసుల్లో ఇరుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలు రాకుండా పోతాయని, తల్లిదండ్రులు కూడా పిల్లల్ని రాత్రి పది గంటల తర్వాత బైక్ లు ఇచ్చి బయటకు పంపవద్దని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మైనర్ యువకులకు 2 వీలర్స్ ఇస్తే తండ్రి లేదా వాహన యజమాని పై కేసులు నమోదు అవుతాయని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## సింగరేణి మండలంలో పర్యటించిన బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ , జూన్ 1:కారేపల్లి మండలం లో సోమవారం నాడు విస్తృతంగా పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ కుమార్తె బానోత్ మనీషా లక్ష్మి భాగ్యనగర్ తండా లో కేకే ట్రేడర్స్ అజ్మీరా కిరణ్ ఫెర్టిలైజర్ షాప్ ని రిబ్బన్ కట్ చేసి ఆమె ప్రారంభిచారు. అనంతరం సింగరేణి మండలం మాజీ జడ్పీటీసీ వాంకోడొత్ జగన్ కుటుంబ సభ్యులను, మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భాగ్యనగర్ తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ బన్సిలర్ సుజాత కుటుంబ సభ్యులను, ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సోముధుల నాగరాజు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు . అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా మైనారిటీ నాయకులు ఎస్.కె గౌసద్దీన్ ఇంట్లో తేనీటి విందు లో పాల్గొనడం జరిగినది . ఈ కార్యక్రమంలో మండలం మాజీ జడ్పీటీసీ వాంకొడొత్ జగన్ నాయక్ , డోకేన , మాజీ సర్పంచ్లు జర్పాల హచ్చు, మోహన్ , జడల కళ్యాణ్ , ధారావత్ వికాస్ , బానోత్ రాజేష్, మణికొండ నాగేశ్వరరావు , తెలగొల్లా రామారావు , మురళి , పేర్ని వెంకటేశ్వర్లు , పొడుగు హరీష్ , రమేష్ , మూతి కోటేశ్వరరావు , అజ్మీరా రవి , వెంకట్ , ఖలీల్ ఖాన్, సురేష్ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డే లో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 1.(లోకల్ గైడ్)నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 46 మంది బాధితులు తమ సమస్యలు, భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు , ఇతర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీ శరత్ చంద్ర పవార్ కి అందజేశారు. ప్రతి ఫిర్యాదును జిల్లా ఎస్పీ పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యలను త్వరితగతిన చట్టప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఫిర్యాదుదారులతో మాట్లాడిన ఎస్పీ , ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా ముందుకు రావాలని, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం

### - కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి





శేరిలింగంపల్లి, జూన్ 1 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉద్యమకారులకు బిఆర్ఎస్ నాయకుడు పుట్టా నరేందర్ యాదవ్, తెలంగాణ ఉద్యమకారుడు మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో నల్లగండ్లలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యమ కారులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం పోరాడి ప్రాణత్యాగాలు చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సాధనలో 1969 నుంచి 2014 వరకు వేలాది మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన గౌరవం, న్యాయం చేయాలని కోరారు. పుట్టా నరేందర్ యాదవ్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన కమిటీ ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పలువురు ఉద్యమ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కారణమైన ఉద్యమకారులకు అన్ని ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ కె సాయన్న, బొబ్బ నవతారెడ్డి, మమత, బాలరాజు, మల్లారెడ్డి, సామ వెంకట్ రెడ్డి, అందెల సత్యనారాయణ యాదవ్, బాలరాజు, పాశం రాజు యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## తొలి దశ ఇంటి జాబితా, గృహ గణన ప్రక్రియను వేగవంతం చేయాలి

### -రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### -కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

రంగారెడ్డి, జూన్ 1 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత ప్రభుత్వం చేపడుతున్న జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న తొలి దశ ఇంటి జాబితా (హౌస్ లిస్టింగ్), గృహ గణన (హౌసింగ్ సెన్సస్) ప్రక్రియను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జనగణన కార్యక్రమ పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో జరుగుతున్న గృహ గణన పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు పునాది వంటిదని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ప్రతి గృహాన్ని సందర్శించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో సేకరించడంతో పాటు ఎలాంటి పొరపాట్లు లేకుండా అత్యంత జాగ్రత్తతో విధులు నిర్వహించాలని తెలిపారు. గణన ప్రక్రియలో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని, అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాలలో గృహ గణన ప్రక్రియను మరింత వేగవంతం చేసి వంద శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ, వేడుకలను ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఏర్పాటును ముందుగానే పరిశీలించి పూర్తి చేయాలని, వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

## మహిళలకు పుట్టింటి పట్టుచీరలు ఇందిరమ్మ చీరలు. నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి. పలు డివిజన్ లో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 1.(లోకల్ గైడ్)రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టింటి పట్టుచీరలు లాగా మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు .ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం చర్లపల్లిలోని 15వ డివిజన్ హైస్కూల్ వద్ద, 16వ డివిజన్ బీసీ కాలనీలో స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఇందిరమ్మ మహిళా శక్తి కింద మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేసిందని అన్నారు .మహిళా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందజేస్తుందని తెలిపారు .నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని డివిజన్లో అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెరిక స్వాతి వినాయక రాజు, దొడ్డి రమేష్,వార్డు అధికారులు, ఆర్ పి లు, కందుల ఎల్లేష్,శంకరప్ప, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశ్చిమ నియోజకవర్గ డివిజన్లకు ఇంచార్జుల నియామకం

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి....వెల్లడి

హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్01(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజన్లకు నూతన ఇంచార్జులను నియమించినట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరడంతో పాటు ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రతి డివిజన్‌కు ప్రత్యేక ఇంచార్జులను నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నియమితులైన ఇంచార్జులు తమ పరిధిలోని ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల మధ్య సమన్వయం పెంపొందించడంలో ఇంచార్జులు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా 4వ). డివిజన్‌కు తుడి చందర్, 5వ). డివిజన్‌కు కుర వెంకట్, 6వ). డివిజన్‌కు నాయిని అమరేందర్ రెడ్డి, 7వ). డివిజన్‌కు ఆనంద్, 8వ). డివిజన్‌కు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, 9వ). డివిజన్‌కు అలువాల కార్తీక్, 10వ). డివిజన్‌కు సమీ, 11వ). డివిజన్‌కు బోడ అన్నాయ్, 29వ). డివిజన్‌కు అశోక్ రావు, 30వ)డివిజన్‌కు జగన్ మోహన్ రెడ్డి,31వ). డివిజన్‌కు బత్తిని శ్రీనివాస్ రావు, 47వ). డివిజన్‌కు విష్ణువర్ధన్ రెడ్డి,49వ). డివిజన్‌కు డాక్టర్ శ్రవణ్, 50వ). డివిజన్‌కు కౌటిల్ రెడ్డి, 51వ).డివిజన్‌కు గొట్టుముక్కల రమణ రెడ్డి, 53వ) డివిజన్‌కు మార్క విజయ్ గౌడ్, 54వ). డివిజన్‌కు తాడిశెట్టి విద్యాసాగర్, 57వ). డివిజన్‌కు ఈ.వీ శ్రీనివాస్ రావు, 58వ). డివిజన్‌కు శ్రవణ్, 59వ). డివిజన్‌కు వరద రాజేశ్వర్ రావు, 60వ). డివిజన్‌కు పెరుమాండ్ల రామకృష్ణ, 61వ).డివిజన్‌కు తోట రాజ్‌కుమార్,62వ). డివిజన్‌కు తౌటం రవీందర్, 63వ).డివిజన్‌కు అజీజ్ ఖాన్ లను నియమించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.ప్రజలకు మరింత చేరువగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి ఇంచార్జులు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు.

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 1.(లోకల్ గైడ్).రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు .నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 5వ డివిజన్ రామ్ నగర్ లో మేడి లక్ష్మి-ఈదయ్య దంపతులు సోమవారం నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేశారు .ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పున్న జ్ఞానేశ్వరి గణేష్ పాల్గొని ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేసిన దంపతులను అభినందించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూర అవుతాయని అన్నారు .ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు .మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ పున్న గణేష్, రేఖల భద్రాద్రి, కోట శంకర్, యసిక అశోక్, మణి, సాయి, రాహుల్,సురేందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# "జల్ సంచయ్ జల్ భాగీదారి "కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రెండో స్థానంలో నిలపడం పట్ల అధికారులకు అభినందనలు.

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.






నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .జూన్ 1 .(లోకల్ గైడ్)"జల్ సంచయ్ జల్ భాగీదారి" కార్యక్రమంలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను అభినందించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆయన వివిధ అంశాల పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా "జల్ సంచాయ్ జన్ బాగిదారి" కార్యక్రమం కింద జిల్లాలో లక్ష ,50,000 పనులు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించగా, లక్ష ఇరవై తొమ్మిది వేల పనులను పూర్తి చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు. ఇందుకు కృషి చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, సిబ్బంది, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులను ఆయన అభినందించారు. అన్ని పథకాల అమలలో ఇదేవిధంగా అధికారులందరూ టీం వర్క్ చేసి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. అలాగే ఈనెల 1 నుండి 5 వరకు " స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు" కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమ విజయవంథానికి జిల్లా అధికారులందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన "స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు" పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా ఈ నెల 1 నుండి 12 వరకు పర్యావరణ వారోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా జూన్ 1న పర్యావరణంపై అవగాహన కల్పించడం , జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవం ,నాలుగున విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాల నిర్వహణ, ఐదున పర్యావరణ దినోత్సవం, ఆరున ప్రకృతి కార్యక్రమాల నిర్వహణ, జూన్ 8న మౌలిక సౌకర్యాల కల్పన, 9న కమ్యూనిటీ పర్యావరణ కార్యక్రమాలు, 10న గ్రాస్ రూట్ పర్యావరణ కార్యక్రమాలు, 11న జూ, వన్యప్రాణులు వన దర్శిని కార్యక్రమం, 12న వీటన్నిటిపై సమీక్ష ఉంటుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి నూతనంగా ప్రవేశపెట్టనున్న ఆరోగ్య కార్డులు, సర్వీస్ రిజిస్టర్ల ఆన్లైన్ అప్డేషన్ కు సంబంధించి అన్ని శాఖల అధికారులు తక్షణమే ఐ ఎం ఎఫ్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులన్నీ జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 43, ఇతర శాఖలకు 75 మొత్తం 118 ఫిర్యాదులు వచ్చాయి . రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఎఫ్ఓ ఎస్. రాజశేఖర్, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పై రూపొందించిన గోడపత్రికను, అంతేకాక సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై రూపొందించిన నూతన నియమాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# మానవత్వం చాటుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

ఎల్ వో సీ ద్వారా 4 లక్షల ఆర్థిక సహాయం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 1 : దుబ్బ తండ గ్రామ పంచాయతీ మేకల తండా గ్రామానికి చెందిన గుగులోత్ కుమార్ తండ్రి సెట్ రామ్ కు అత్యవసర చికిత్స నిమిత్తం 4,00,000 లక్షల రూపాయలను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ నుండి ఎల్ వో సీ ద్వారా ఆర్థిక సహాయం లబ్దిదారునికి సోమవారం నాడు క్యాంపు కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని, ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజన గురుకులాలకు సరఫరాల కోసం టెండర్ల ఆహ్వానం

## ఎస్సీ, ఎస్టీ టెండర్ దారులకు ఈఎండీలో 40 శాతం రాయితీ



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని 32 గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు 2026-27 విద్యా సంవత్సరానికి అవసరమైన కూరగాయలు, పండ్లు, స్కిన్‌లెస్ చికెన్, మటన్, స్వీపింగ్ అండ్ శానిటేషన్, కేటరింగ్ సేవల సరఫరా కోసం ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన టెండర్ దారుల నుంచి సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ తెలిపారు. టెండర్ షెడ్యూల్‌లు జూన్ 2 ఉదయం 10.30 గంటల నుంచి జూన్ 5 సాయంత్రం 5 గంటల వరకు ఐటిడిఏలోని ప్రాంతీయ సమన్వయాధికారి (గురుకులం) కార్యాలయం, భద్రాచలం వద్ద అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఒక్కో టెండర్ షెడ్యూల్ ధర రూ 2,000గా నిర్ణయించగా, ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కూరగాయలు, పండ్లు, చికెన్, మటన్, కేటరింగ్ సేవలు, స్వీపింగ్ అండ్ శానిటేషన్ సేవలకు వేర్వేరుగా టెండర్లు సమర్పించాల్సి ఉంటుందని, టెండర్లను జూన్ 5 సాయంత్రం 5 గంటలలోపు ప్రాజెక్టు అధికారి, ఐటిడిఏ, భద్రాచలం కార్యాలయంలోని టెండర్ బాక్స్‌లో వేయాలని సూచించారు. జూన్ 6 ఉదయం 11 గంటలకు టెండర్ దారుల సమక్షంలో టెండర్లు తెరిచి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు చెందిన పాన్ కార్డు, టిన్ కార్డు, బ్యాంకు ఖాతా కలిగిన వ్యాపారులు మాత్రమే టెండర్లలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ టెండర్ దారులకు ఈఎండీ మొత్తంలో 40 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9441507744 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం.

జిల్లా అధికారులందరూ సిబ్బందితో సహా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరు కావాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి జూన్ 1 .(లోకల్ గైడ్)ఈనెల 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా అధికారులందరూ సిబ్బందితో సహా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలపై ఆయన జిల్లా అధికారులతో సమీక్షించారు .ఈ సంవత్సరం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకానున్నారని, ఉదయం 7: 45 నిమిషాలకు క్లాక్ టవర్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తారని, అనంతరం ఉదయం 8 గంటలకు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందన స్వీకరిస్తారని, అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని ,ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, వివిధ శాఖల ద్వారా ఆ శాఖల అభివృద్ధిని తెలియజేసే శకటాల ప్రదర్శన, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాల ప్రధానం ఉంటుందని, అనంతరం ఆయా శాఖలు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను మంత్రి సందర్శిస్తారని తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఎఫ్ఓ రాజశేఖర్, జిల్లా అధికారులు హాజరయ్యారు .




# విద్య హక్కు చట్టం అమలు చేయాలి . మానవ హక్కుల వేదిక .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 1 .(లోకల్ గైడ్ ).జూన్ నెలలో పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, జిల్లా వ్యాప్తంగా పాఠశాలల మౌలిక సదుపాయాలు కనీస వసతులపై సమీక్ష నిర్వహించి వాటిని పరిష్కరించాలని మానవ హక్కుల వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ తరఫునసోమవారం వినతిపత్రాన్ని ప్రజావాణిలో నల్గొండ జిల్లా కలెక్టర్ కి ఇవ్వడం జరిగిందని మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి అన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రకారం విద్యనభ్యసించే ప్రాథమిక హక్కులోను, గౌరవప్రదమైన జీవన హక్కులోను ఒక ముఖ్యమైన భాగమని అన్నారు, నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థల్లో ముఖ్యంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, వసతి గృహాలు (హాస్టళ్లు), నివాస పాఠశాలల్లో (రెసిడెన్షియల్ స్కూల్స్) ప్రస్తుతం ఉన్న వసతులపై సమగ్ర సమీక్షను చేపట్టి సరియైన సౌకర్యాలు కల్పించాలని ,అసురక్షితమైన పరిస్థితుల్లో చదువుకోవాల్సిన దుస్థితి రాకుండా చూడాలని యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్‌ల లభ్యత, వాటి సకాలంలో పంపిణీ,నీటి సదుపాయం పరిశుభ్రతతో కూడిన, బాలబాలికలకు విడివిడిగా పనిచేసే మరుగుదొడ్లు,సురక్షితమైన తాగునీటి సౌకర్యం,తరగతి గదులు, విద్యుత్ దీపాలు (లైటింగ్), కూర్చోవడానికి బెంచీలు మరియు దివ్యాంగుల కోసం ర్యాంప్‌ల వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాలు,మధ్యాహ్న భోజనం, పరిశుభ్రత మరియు పాఠశాల పరిసరాలు.దీనితో పాటు, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలని పారదర్శకత, మరియు మౌలిక సదుపాయాల నిబంధనల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అన్ని ప్రైవేటు పాఠశాలలో విద్య హక్కు చట్ట ప్రకారం మొత్తం విద్యార్థులలో 25% పిల్లలకు ఉచితంగా విద్యను అందించే విధంగా పాఠశాల యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని మేము కలెక్టర్ గారిని కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌ఎఫ్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు చింతమల్ల గురవయ్య, సహాయ కార్యదర్శి, లక్ష్మల్ల మధు ప్రజా సంఘాల నాయకుడు గద్దపాటి సురేందర్, మోత్కూరు శ్రీనివాస్, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్...




లోకల్ గైడ్' ఖమ్మం అర్ధరాత్రి రోడ్లపై హద్దుమీరి ప్రవర్తించిన యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదురాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీ గెలుచుకున్న ఆనందంలో ఖమ్మం నగరంలో అర్ధరాత్రి రోడ్లపై హద్దుమీరి ప్రవర్తించిన యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకునట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.గత రాత్రి ఖమ్మం జడ్పీ సెంటర్లో కొంతమంది యువకులు రోడ్లపైకి వచ్చి మోటార్ సైకిల్ పై త్రిబుల్ రైడింగ్, విన్యాసాలు చేస్తూ చక్కర్లు కొడుతూ సైలెన్సర్ల మోతతో రోడ్లపై వెళ్లే ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం కలిగించి టపాసులు కాలుస్తూ ప్రజలకు భయాందోళన గురి చేసిన ఏడుగురు యువకుల పై సిటీ పోలీస్ పబ్లిక్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి ఐదు మోటర్ సైకిల్ లను సీజ్ చేసినట్లు తెలిపారు. సిసిటీవీ ఫుటేజ్ ఆధారంగా మరి కొంతమంది యువకులను గుర్తించి కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు పుట్టినరోజు పేరిట, పార్టీలు చేసుకుంటూ అర్ధరాత్రి సమయాల్లో నగరంలో తాగి రోడ్లపై ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కేసులు నమోదు చేయడం తప్పవని అన్నారు. చదువుకునే యువత కేసుల్లో ఇరుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలు రాకుండా పోతాయని, తల్లిదండ్రులు కూడా పిల్లల్ని రాత్రి పది గంటల తర్వాత బైక్ లు ఇచ్చి బయటకు పంపవద్దని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మైనర్ యువకులకు 2 వీలర్స్ ఇస్తే మైనర్ల తో పాటు తండ్రి, వాహన యజమాని పై కేసులు నమోదు అవుతాయని ఇన్స్పెక్టర్ తెలిపారు.

# సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటించిన బానోతు మనిషా లక్ష్మి మదన్ లాల్



కారేపల్లి, జూన్ 01 : ఈ నెలలో చేపట్టనున్న బీఆర్ఎస్ సభ్యత్వ నమోదులో పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా భాగస్వాములై విజయవంతం చేయాలని ఆ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మనిషా లక్ష్మి పిలుపునిచ్చారు. సింగరేణి మండలంలో సోమవారం ఆమె విస్తృతంగా పర్యటించారు. ముందుగా భాగ్యనగర్ తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన కేకే ఫెర్టిలైజర్ షాపును ఆమె ప్రారంభిచారు. అనంతరం సింగరేణి మండల మాజీ జడ్పీటీసీ వాంకోడొత్ జగన్ ఇంట్లో తేనీటి విందుకు హాజరయ్యారు. కారేపల్లిలో ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సోముధుల నాగరాజు దగ్గరకు వెళ్లి పరామర్శించి ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. జిల్లా మైనారిటీ నాయకులు షేక్ గౌసద్దీన్ ఇంట్లో పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. సింగరేణి మండలంలో త్వరలో చేపట్టబోయే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వాంకొడొత్ జగన్ నాయక్, నాయకులు డోకేన రవీందర్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, మాజీ సర్పంచులు సుజాత, జర్పాల హచ్చు, మోహన్, నాయకులు జడల కళ్యాణ్, ధారావత్ వికాస్, బానోత్ రాజేష్, మణికొండ నాగేశ్వరరావు, తెలగొల్లా రామారావు, గంగరబోయిన మురళి, పేర్ని వెంకటేశ్వర్లు, పొడుగు హరీష్, రమేష్, మూతి కోటేశ్వరరావు, అజ్మీరా రవి, వెంకట్, ఖలీల్ ఖాన్, సురేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి.....జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూన్ 01:లోకల్ గైడ్ :ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన కన్నేటీ రంగయ్య ముచ్చర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 255, 262లో ఆరు ఎకరాల 20 గుంటలు వ్యవసాయ సాగు భూమి ఉందని, ఈ పొలంలోకి వెళ్ళుటకు దారి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామానికి చెందిన ఎం.వెన్నెల తనకు తల్లి తండ్రులు లేరని, 10వ తరగతి ఉత్తీర్ణత 493 మార్కులతో సాధించడం జరిగిందని, తనకు ఎం.పి.హెచ్.డబ్ల్యూ లో సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.సి.ఓ బీసీ సంక్షేమ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికులకు అందించే ప్రసూతి ఆర్థిక సహాయం తనకు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లేబర్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అభినందనలు: ఐఐఐటి బాసర విజేతలకు శుభాకాంక్షలు!

ఐఐఐటి బాసర ఎంపిక జాబితాలో అద్భుతమైన ర్యాంకులతో స్థానం సంపాదించి, మన పాఠశాల పేరును జిల్లా స్థాయిలో నిలబెట్టిన మా ప్రియతమ విద్యార్థినులకు హృదయపూర్వక అభినందనలు.



**విజేతలు:**



కుమారి పి. పవిత్ర (ర్యాంక్: 104)కుమారి దగ్గుపాటి మహిమ (ర్యాంక్: 1429)జోగులాంబ గద్వాల్ జిల్లా నుండి ఎంపికైన మొత్తం 18 మంది విద్యార్థులలో ఇద్దరు మన జడ్పీహెచ్ఎస్ ఉత్తనూర్ పాఠశాల వారే కావడం మా అందరికీ ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. ఈ ఘనత సాధించిన విద్యార్థినులకు, వారికి వెన్నుదన్నుగా నిలిచిన తల్లిదండ్రులకు మరియు నిరంతరం ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు.మీరు ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి మంచి సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నాము.శుభాకాంక్షలతో:?మ్మ ఆదర్శ పాఠశాల కమిటీగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయ బృందంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉత్తనూర్

# దీర్ఘకాల ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు.... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

11 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూన్ 01:లోకల్ గైడ్ :సోమవారం కలెక్టరేట్ లో మే 31, 2026 నాటికి పదవి విరమణ పొందిన 11 మంది ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు.గిరిజన సంక్షేమ శాఖలో హెడ్మాస్టర్ గా పనిచేసిన అజ్మీర రాములు, దీటీ శ్రీనివాస్, సోషల్





స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన శ్యామ్ సుందర్ రావు, కామాటి బోడ బాసు, రెవెన్యూ శాఖలో నాయబ్ తహసిల్దార్ గా పని చేసిన సయ్యద్ రెహ్మాన్, పశుసంవర్ధక శాఖ పరిధిలో లైవ్ స్టాక్ అధికారిగా పని చేసిన ఎన్.రాంబాబు, సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో ఎంఎన్ఓ గా పని చేసిన రామ చంద్రరావు, పంచాయతీ శాఖలోని పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకటరమణ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ లో కార్యాలయ సపోర్టుగా పనిచేసిన ఫాతిమా, సెరికల్చర్ విభాగంలో డిప్యూటీ డైరెక్టర్ గా పని చేసిన ముత్యాలు అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసిన రేణు శర్మ పదవి విరమణ వేడుకలు బాగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలు నిర్విరామంగా అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు , సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం పదవి విరమణ పొందిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నా

# నిబంధనలు పాటించని వైన్స్ కి నోటీస్ నకిలీ పదార్థాలకు అడ్డాగా ఆరుట్ల వైన్స్...!

శ్రీ వారాహి వైన్స్ లో కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..!

బహిరంగంగా ప్లాస్టిక్ వ్యర్థాలు కాలుస్తున్న ప్రేక్షక పాత్రలో అధికారులు...!





గ్రామ పంచాయతీ కార్యాలయం : ఆరుట్ల

Date: 30/05/2026

నోటీస్

A. Swamy Goud 30/05/26

మంచాల, జూన్ 1, ( లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలోని శ్రీ వారాహి వైన్స్ ఏర్పడి నెలలు గడుస్తున్న ట్రేడ్ లైసెన్స్ తీసుకోలేదని గ్రామపంచాయతీ నోటీస్ జారీ చేసింది. గతంలోనే లైసెన్స్ కు అప్లై చేసుకోవాలని , పంచాయతీరాజ్ చట్టాలకు లోబడి పన్ను చెల్లించాలని నోటీసి ఇచ్చినా స్పందనలేదని మరోసారి నోటీసు ఇచ్చామని అధికారులు తెలిపారు. ఈ వైన్స్ లో నాణ్యత ప్రమాణాలు పాటించని, గుర్తింపు లేని వాటర్ బాటిల్లు వాటర్ ప్యాకెట్లు అమ్ముతున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. అధికారులు తెలిపిన కడుపులోపు లైసెన్స్ కి దరఖాస్తు చేసుకొని యెడల పంచాయతీరాజ్ చట్టం 2018 లోబడి చర్యలు ఉంటాయని నోటీసులో తెలిపారు.

# : రంగారెడ్డి జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదులు వెల్లువ.

ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి -జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో వివిధ సమస్యల పై 129 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించరాదని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు చెందిన (28) దరఖాస్తులు, ఇతర శాఖలకు చెందిన (101) దరఖాస్తులు, మొత్తం (129 ) దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జూన్ 2 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న "పర్యావరణ పరిరక్షణ మరియు అటవీ అవగాహన వారోత్సవాలను" విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయానికి హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు."ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఒక సమర్థవంతమైన వేదిక. ప్రజల వినతులపై అధికారులు స్పందనాత్మకంగా వ్యవహరించి త్వరితగతిన పరిష్కారం చూపాలి. అదే విధంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం, పర్యావరణ పరిరక్షణ వారోత్సవాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి" అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి (రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు ఆరోగ్యాలతో చెలగాటమా...! ప్రేక్షక పాత్రలో అధికారులు...!

అనుమతులు లేకుండానే ఐస్ క్రీమ్ తయారీ..

చర్యలు తీసుకోవాలని ప్రజల వేడుకోలు.




తుర్కయంజాల్ జూన్ 1, ( లోకల్ గైడ్ ): ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని కోహెడలో కొన్ని సంవత్సరాలుగా గుట్టుచప్పుడు కాకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కొందరు ఐస్ క్రీం తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. వివిధ శాఖల అనుమతులు లేకుండానే ఐస్ క్రీమ్ తయారు చేసి పిల్లల అనారోగ్యానికి కారణం అవుతున్నారు. ఐస్ క్రీమ్ తయారీ కేంద్రానికి భూగర్భ జల శాఖ, ఫుడ్ సేఫ్టీ, జీఎస్ టీ, స్థానిక మున్సిపల్ లైసెన్స్,పర్యావరణ శాఖ,పరిశ్రమల శాఖ,అగ్నిమాపక శాఖ,ఆహార భద్రతా ప్రమాణాల ప్రణాళిక ... ఇలా కొన్ని శాఖల అనుమతులు తప్పనిసరిగా నిబంధనలు ఉన్నాయి. గ్రేటర్ అధికారులను సంప్రదించగా ట్రేడ్ లైసెన్స్ లేదని కనీసం ఇంటి నెంబర్ కూడా కేటాయించలేదని తెలిసింది. అధికారులు స్పందించి నిర్వహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం తెలంగాణ అమరవీరులకు స్మృతి దీపం

తెలంగాణ అస్తిత్వంపై

కుట్రలు చేస్తే సహించం.

ఉద్యమ నాయకులు పందుల సైదులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 1. (లోకల్ గైడ్).అమరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని వారి త్యాగాలను నిరంతరం కొనియాడాల్సిన బాధ్యత తెలంగాణ సమాజం పై ఉందని వారు కలలుగన్న తెలంగాణ కోసం ముందుకు సాగాలిసిన అవసరం ఉందని తెలంగాణ ఉద్యమ నాయకులు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి పుష్కరకాలం పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ పౌర సమాజ సంస్థలు, ప్రజాసంఘాలు, మేధావులు, విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన చేసి అమరుల స్మృతి దీపం పేరిట అమరులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులు పందుల సైదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వివిధ దశల్లో పనిచేసిన ఉద్యమ శక్తులు సంయుక్తంగా అమరుల స్మృతి దీపం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వేలాది మంది అమరవీరుల త్యాగాలను కొనియాడుతూ,త్యాగస్ఫూర్తిని గుర్తు తీసుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్ల వచ్చినది కాదని,విద్యార్థులు, యువత,ఉద్యోగులు,రైతులు,మహిళలు, వివిధ వర్గాల ప్రజల దశాబ్దాల పోరాటాలు,వేలాది మంది అమరుల ఆత్మబలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని అన్నారు. తెలంగాణ చరిత్రలో అమరవీరుల త్యాగాలు శాశ్వతంగా నిలిచిపోతాయని, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉద్యమకారులుగా మాపై ఉందన్నారు.అమరులు కలలుగన్న తెలంగాణ అంటే కేవలం ప్రత్యేక రాష్ట్రం మాత్రమే కాదని, దోపిడీ,పీడన,సామాజిక అసమానతలు,ప్రాంతీయ వివక్ష,నిరుద్యోగం, అన్యాయాలు లేని ప్రజాస్వామిక, సమానత్వ తెలంగాణ అన్నారు.తెలంగాణ ఏర్పడి పన్నెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ అమరవీరుల ఆశయాలకు అనుగుణమైన పాలన ఇంకా పూర్తిస్థాయిలో అమలుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర అప్పులు ప్రస్తుతం ఎనిమిదిన్నర లక్షల కోట్ల రూపాయలను దాటినప్పటికీ అభివృద్ధి ఫలాలు సాధారణ ప్రజలకు సమానంగా అందడం లేదన్నారు. అభివృద్ధి పేరుతో హైదరాబాద్ నగరానికే ప్రాధాన్యత ఇస్తూ, మిగతా జిల్లాలు, మండలాలు, గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్న ధోరణి ఆందోళన కలిగిస్తోందన్నారు.తెలంగాణ ఉద్యమం లక్ష్యం కేవలం ఒక నగర అభివృద్ధి కాదని,రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి జిల్లా సమానంగా అభివృద్ధి చెందడమేనని స్పష్టం చేశారు.వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాధి, పరిశ్రమలు సామాజిక సంక్షేమ రంగాలలో సమగ్ర అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయడం, ప్రభుత్వ విద్యా మరియు వైద్య వ్యవస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన నాటి నుండి నేటి వరకు సమైక్యవాద భావజాలంతో పనిచేసే శక్తులు, తెలంగాణ వ్యతిరేక రాజకీయ శక్తులు, తెలంగాణ అస్తిత్వాన్ని అంగీకరించలేని వర్గాలు రాష్ట్ర స్వాభిమానాన్ని దెబ్బతీయడానికి వివిధ రూపాల్లో కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు.తెలంగాణ భాష, సంస్కృతి, చరిత్ర, రాజకీయ అస్తిత్వం, స్వయంపాలన భావనలను బలహీనపరిచే ప్రయత్నాల పట్ల తెలంగాణ సమాజం అప్రమత్తంగా గమనించాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ అస్తిత్వం అనేది కేవలం భౌగోళిక సరిహద్దుల ప్రశ్న కాదని, అది స్వాభిమానం, స్వయంపాలన, సామాజిక న్యాయం, ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు. తెలంగాణపై విషపూరిత సమైక్య శక్తులు అనవసరమైన ప్రేలాపనలు చేస్తే చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేమన్నారు.తెలంగాణ అస్తిత్వంపై కుట్రలు చేస్తే తెలంగాణ సమాజం మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతుందని హెచ్చరించారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అంటే,వారు కలలుగన్న తెలంగాణ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేయడమే వారికి నిజమైన నివాళి అని అన్నారు.అమరుల స్మృతి దీపం కార్యక్రమం తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని సజీవంగా ఉంచడంతో పాటు భావితరాలకు తెలంగాణ చరిత్రను పరిచయం చేసే ప్రజా చైతన్య కార్యక్రమంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు. తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన వరకు ప్రజాస్వామ్య పంథాలో పోరాటాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అమరుల త్యాగం తెలంగాణకు పునాది అని వారి ఆశయాల సాధనే వ నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బోనగిరి దేవేందర్,చీర పంకజ్ యాదవ్,,దూసరి కిరణ్ కుమార్, చింతమల్ల గురువయ్య, కే.పర్వతాలు,ఇందూరి సాగర్,ఆర్.విజయ్ కుమార్, పి.ఏడుకొండలు, మల్లేశం ఆర్ లక్ష్మయ్య,పెండెం ధనుంజయ నేత, వెంకటేశ్వర్లు,బీవీ చారి, గద్దపాటి సురేందర్, కే.రత్నయ్య, సునీత,గూడూరి జానకిరామ్ రెడ్డి,అయితగోని జనార్దన్ గౌడ్,మాతంగి అమర్,బట్టు నవీన్,కొండేటి మురళి, తదితరులు పాల్గొన్నారు.

# పేద కాంట్రాక్టర్లను పక్కనబెట్టి బడా కాంట్రాక్టర్లకు లబ్ధి:

బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ కాంట్రాక్టర్స్ జేఏసీ చైర్మన్ మంద శ్యామ్...వెల్లడి

విద్యా వ్యవస్థను నీరు కారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్01(లోకల్ గైడ్ న్యూస్):సోమవారం రోజున హనుమకొండ ఏకశిలా పార్క్ వద్ద తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల కాంట్రాక్టర్స్ జేఏసీ జిల్లా అధ్యక్షులు బొల్లె మధుకర్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మంద శ్యామ్ మాట్లాడుతూ నిన్నటి రోజున సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ అడ్లూరు లక్ష్మణ్ మాట్లాడుతూ టెండర్ల వలన పిల్లలకు అన్యాయం జరుగుతుందని మాట్లాడారు.ఈ యొక్క వేదిక లో మిమ్ముల్ని ప్రశ్నించడం జరుగుతుంది టెండర్స్ లో పిల్లలు అన్యాయం జరుగుతుంది అని అన్నారు కానీ పోయిన సంవత్సరం ఒక కోడి గుడ్డు మాట్లాడితే 2023 - 24 సంవత్సరంలో టెండర్స్ కి డిసిపి లెవెల్ లో జరిగినది అందులో టెండర్స్ కి వెళ్ళిన మేము ఒక ఎగ్గు ధర 4: 80 పైసలు వేసాము కానీ ఇప్పుడు అదే టెండర్ను బడా కాంట్రాక్టర్లకి 2024-25 సంవత్సరంలో ౹ావీఖ విధానం చేసి 6:05 పైసలు ఇచ్చారు అంటే దీనివల్ల పిల్లలకు అన్యాయం జరగడం లేదా ఒకసారి మీరు గమనించండి అని అన్నారు.అడ్లూరి లక్ష్మణ్ మీరు మినిస్టర్ గా పని చేస్తున్నారు మీ నాయకుడైన రేవంత్ రెడ్డి రాసిస్తున్న స్క్రిప్టు చదువుకుంటూ ఉండకండి పిల్లలకు న్యాయం జరిగే విధంగా చేయండి విద్యా విధానంలో మార్పులు తీసుకొస్తామని ప్రభుత్వ పాఠశాలను కూడా ప్రైవేటు స్కూల్స్ లాగా మారుస్తామని విద్యారంగంలో ప్రతి ఒక్క నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ పెడతామని ఎల్కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని చెప్పి కనీసం ఇప్పటివరకు వాటి ఊసు కూడా లేదు మీరా ఈ రోజు విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని మాట్లాడేవారు రేవంత్ రెడ్డి మిమ్మల్ని ఒకటి అడుగుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో పిల్లలకు ఉన్నతమైన చదువుల కోసం 1000 కి పైగా గురుకుల పాఠశాలు నెలకొల్పారు అదేవిధంగా హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో బిఆర్ఎస్ గవర్నమెంట్ ఢిల్లీ యూనివర్సిటీ హిందూ కాలేజ్ హన్సురాజ్ కాలేజ్ లేడి శ్రీరామ్ కాలేజ్ లో ఈ పేద విద్యార్థులను చదివించడం జరిగింది ఈ విద్యార్థులకు అవకాశం కల్పించి అక్కడ విద్యార్థులు ఉండి చదివే విధముగా హాస్టల్ వసతి కల్పించి గొప్ప చదువులు అందించడం జరిగిందని తెలిపారు కానీ మీరు ఈ యొక్క సిస్టమ్ కుంటుపరుస్తూ పేద విద్యార్థుల చదువుకోవద్దని ఆలోచనతో అన్నిటిని తుంగలో తొక్కారు అటు పోగా ప్రైవేటు యజమాన్యం ఇబ్రహీంపట్నంలో బిజెపి నాయకున్ని ఏబీఎన్ లేక్ ఫెయిల్ గ్లోబల్ స్కూల్ ను ప్రారంభించడానికి ఎలా పోతావు మాట్లాడారూ అంటే పేద విద్యలతో పైన ప్రేమ ఉన్నట్ల లేకపోతే ప్రవేటు యజమాన్యం పైన ప్రేమ ఉన్నట్ల నీ యొక్క విజ్ఞతకే తెలవాలి అన్నారు.అదేవిధంగా బిఆర్ఎస్ గవర్నమెంట్ లో వృత్తి రిత్యా విద్య కోర్సులు మరియు ఎంబిబిఎస్ కోచింగ్ కోసం అందించే గౌలిదొడ్డి లాంటి స్కూల్లను మూయించిన ఘనత నీకే దక్కుతుందని మాట్లాడారు.రేవంత్ రెడ్డి మీ యొక్క ప్రజాపాలనలో లక్షల మందిని కోటీశ్వరుని చేస్తా అని చెప్పావు కానీ మేము గురుకులంలో టెండర్లకు వస్తే తట్టుకోని మనస్తత్వం మీది ఈ పేద ప్రజల పైన ప్రేమ ఎట్లా ఉంది నీకే తెలియాలి పర్సంటేజ్ మీద ఆలోచించే మనస్తత్వం ఉన్న నువ్వు ఈ పేద ప్రజలు చిన్నచిన్న టెండర్లు చేసుకుంటే తట్టుకోలేక ఉంటున్నావు అన్నారు. ఈ యొక్క ప్రెస్ మీట్ గా వేదికగా మీకు ఒకటే చెబుతున్నాను ఇకనైనా మేల్కొనండి అట్లూరి లక్ష్మణ్ కి సీఎం రేవంత్ రెడ్డికి మా యొక్క ధర్నాకి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇరువురు వచ్చి మద్దతు ప్రకటించారు అది మెరూన్ జీర్ణించుకోలేకపోతున్నారు అంటే పేదలకు అన్యాయం జరుగుతుంటే ఎవరు మాట్లాడకూడాద.? మీ యొక్క నియంత పోకడలకు ఖబర్దార్ మీరు ఇలాగనే కొనసాగిస్తే ధర్నాలు చేసి రాస్తారోకో చేయడానికి సిద్ధం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ శనిగరం శ్రీనివాస్ లీగల్ సెల్ అడ్వైజర్ మారపల్లి మనోజ్ ఒంటరి చక్రి బొల్లారం రమాకాంత్ మొట్టమొనిక అంబాల చింటూ మందపల్లి మైపాల్ మోట్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026లో టాప్ 200 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన అలెన్ హైదరాబాద్ విద్యార్థులు



కుత్బుల్లాపూర్ జూన్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఐఐటీ రూర్కీ విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాలలో అలెన్ హైదరాబాద్ విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటారు. ఈ ఫలితాలలో ఇక్కడి విద్యార్థి రుషి ప్రేమ్‌నాథ్ ఆల్ ఇండియా స్థాయిలో 177వ ర్యాంకు సాధించగా, సామవేదం రఘు కపిష్ అక్షిత్ 192వ ర్యాంకు కైవసం చేసుకుని దేశంలోనే టాప్ 200 ర్యాంకర్ల జాబితాలో నిలిచారు. మొత్తం మీద అలెన్ హైదరాబాద్ నుండి ఏడుగురు విద్యార్థులు టాప్ 1000 లోపల ర్యాంకులు సాధించారు. ఈ విజయాలతో అలెన్ హైదరాబాద్ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఫ్యాకల్టీ సభ్యులు అభినందించి సంబరాలు చేసుకున్నారు. ఐఐటీ శిక్షణలో అలెన్ హైదరాబాద్‌కు ఉన్న అగ్రస్థానాన్ని ఈ ఫలితాలు మరోసారి బలోపేతం చేశాయని సెంటర్ హెడ్ సౌరభ్ తివారీ, సౌత్ జోన్ హెడ్ మహేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సంబరాలలో జేఈఈ అడ్వాన్స్‌డ్ గర్ల్స్ టాపర్ ఆరోహి దేశ్‌పాండే కూడా పాల్గొంది. అలెన్‌లో మూడేళ్ల పాటు క్లాస్‌రూమ్ కోచింగ్ తీసుకున్న ఆరోహి 280 మార్కులు సాధించి, గర్ల్స్ కేటగిరీలో ఆల్ ఇండియా 1వ ర్యాంకుతో పాటు కామన్ ర్యాంక్ లిస్ట్‌లో 77వ ర్యాంకు కైవసం చేసుకుంది. జాతీయ స్థాయిలో కోటాకు చెందిన అలెన్ కెరీర్ ఇన్‌స్టిట్యూట్ వరుసగా మూడో ఏడాది కూడా ఆల్ ఇండియా మొదటి ర్యాంకు సాధించి చరిత్ర సృష్టించింది. అంతేకాదు అలెన్ చరిత్రలో రెండోసారి మొదటి మూడు ర్యాంకులను (ఏ ఐ ఆర్), ఏఐఆర్ 2, ఏ ఐ ఆర్ 3) ఒకేసారి కైవసం చేసుకుని సరికొత్త రికార్డు సృష్టించింది. అలెన్ క్లాస్‌రూమ్ విద్యార్థి శుభమ్ కుమార్ 330 మార్కులతో ఆల్ ఇండియా 1వ ర్యాంకు సాధించగా, కబీర్ చిల్లర్ 2వ ర్యాంకు, జతిన్ చహర్ 3వ ర్యాంకు సొంతం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో అలెన్ విద్యార్థులు టాప్ 10 లోపల 6 ర్యాంకులు, టాప్ 50 లోపల 24 ర్యాంకులు సాధించగా, ఆన్‌లైన్ విభాగంలో యశ్వర్ధన్ 52వ ర్యాంకుతో టాపర్‌గా నిలిచాడు.




## ఫరూక్ నగర్ ఎంపీడీవోగా శ్రీకాంత్ చేవెళ్ల ఎంపీడీవోగా బదిలీపై బన్సీలాల్



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలానికి కొత్తగా కె శ్రీకాంత్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమితులయ్యారు. ఈయన తలకొండపల్లి మండలం నుండి బదిలీపై వచ్చారు. సోమవారం శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వారికి సన్మానం చేసి పుష్పగుచ్ఛంతో ఆహ్వానం పలికారు. అదేవిధంగా ఇంతకుముందు మండల పరిషత్ ఫరూక్ నగర్ లో పనిచేసిన ఎం. బన్సీలాల్ ఎంపీడీవో చేవెళ్ళకు బదిలీపై వెళ్లడం జరిగింది. రెండు సంవత్సరాల పాటు ఎంపీడీవోగా బన్సీలాల్ సేవలు అందించారు...

## పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ సంరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు

ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

పులిగుండాల ఎకో టూరిజం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకం నివారణ పోస్టర్ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, జూన్-01:లోకల్ గైడ్ :పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగా భావించి ప్రకృతి సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్,అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి పులిగుండల ఎకో టూరిజం ప్రాజెక్టు, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకం నివారణ పోస్టర్ లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జూన్ 1 నుంచి జూన్ 12 వరకు పర్యావరణ సంరక్షణ అంశంపై జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు.పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, ప్రకృతిని సంరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన వాతావరణాన్ని అందించగల మన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని, పూర్తి స్థాయిలో నిరోధించేందుకు అందరూ సహకరించాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని తెలిపారు. మొక్కలను కాపాడితేనే భవిష్యత్ తరాల జీవనం మెరుగ్గా ఉంటుందని, నేడు పర్యావరణ పరిరక్షణలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించరని అన్నారు. జిల్లాలో పచ్చదనాన్ని పెంపొందించే దిశగా విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు.ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కార్యాలయ సిబ్బంది, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నా

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో వికారాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరూ విద్యార్థులు ఎంపిక

వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్





వికారాబాద్, లోకల్ గైడ్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో లక్కీ డీప్ ద్వారా ఎంపికైన విధ్యార్థులు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వికారాబాద్ జిల్లా 2026-27 సంవత్సరం మునకు వికారాబాద్ జిల్లా లో ఎస్సీ విద్యార్థులకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు 1 వ తరగతి లో ప్రవేశము కొరకు లక్కీ ద్వారా విధ్యార్థులను జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఐఏఎస్ లాటరీ ద్వారా విధ్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. 1.మళ్ళా చరణ్ తండ్రి మాలా గోవింధప్ప, గ్రామం మిట్టబాస్పల్లి, మండలం తాండూర్, వికారాబాద్ జిల్లా.2. తలారి తేజస్విని తండ్రి తలారి జగన్, గ్రామం,ఎన్కతల మండలం మొమిన్ పేట్ వికారాబాద్ జిల్లాజిల్లా నుండి ఇద్దరు విధ్యార్థులను జిల్లా అడిషనల్ కలెక్టర్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి , జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మరియు జిల్లా వెనుక బడిన తగతుల అభివృద్ధి అధికారి పాల్గొన్నారు.

## భద్రగిరి మార్ట్‌లో సరసమైన ధరలకు స్కూల్ సామగ్రి ఐటిడిప పీవో బీ రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం పట్టణ ప్రజలకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ ముఖ్య ప్రకటన చేశారు. అన్ని పాఠశాలలకు సంబంధించిన వివిధ రకాల నోట్‌బుక్స్ భద్రగిరి మార్ట్‌లో సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నోట్‌బుక్స్‌తో పాటు జ్యామెట్రీ బాక్సులు, స్కూల్ బ్యాగులు, విద్యార్థులకు అవసరమైన ఇతర పాఠశాల సామగ్రి కూడా భద్రగిరి మార్ట్‌లో లభిస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తక్కువ ధరలకు నాణ్యమైన విద్యా సామగ్రిని కొనుగోలు చేయాలని సూచించారు. భద్రగిరి మార్ట్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటు ధరల్లో వస్తువులు విక్రయిస్తున్నామని బీ రాహుల్ తెలిపారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు (మంగళవారం) సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కొంగరకలాన్‌లో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబందించిన ఏర్పాట్లను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సోమవారం పరిశీలించారు."తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. ఈ వేడుకలను ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలి. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఏర్పాటును ముందుగానే పరిశీలించి పూర్తి చేయాలి" అని అన్నారు. వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రపంచ గిన్నిస్ రికార్డ్ సాధించిన బాదే జోసఫ్ పిన్స్.

అభినందించిన లైఫ్ ఎడిఫైర్స్ చర్చి వ్యవస్థాపకులు జోనాతన్ సంఘ సభ్యులు.

తల్లిదండ్రులు బాదే విజయ్ లీల.






నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 1.(లోకల్ గైడ్)హైదరాబాద్ గచ్చిబౌలి ఆడిటోరియంలో హలేల్ మ్యూజిక్ స్కూల్ నిర్వహించిన గిన్నిస్ అచ్చి వర్స్ మీట్ ఫిబ్రవరి 26న హైదరాబాద్ లో నిర్వహించారు ప్రపంచంలో 22 దేశాల నుండి 2000 మంది కీబోర్డ్ వాయిద్య కారులో గంటలపాటు కీబోర్డ్ ఆగకుండా వాయిస్తూ వాళ్ల ప్రతిభను కనపరిచిన వారిలో 777 మంది విద్యార్థులకు ప్రపంచ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందజేశారు హల్లెల్ మ్యూజిక్ స్కూల్‌పాఠశాల చైర్మన్ అగస్టీన్ దాదంగి స్వయంగా సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన బాదే విజయ్ లీల కుమారుడుజోసఫ్ ప్రిన్స్ ఈ రికార్డు సాధించాడు అభినందించిన కుటుంబ పెద్దలు పెద్దనాయన పెద్దమ్మ బాదే శ్రీనివాస్ ,ధనమ్మ ,అక్క బాదే దీక్షిత అన్నా బాదే అజయ్ కుమార్ జోసఫ్ ప్రిన్స్ ప్రతిభను చూడడానికి లండన్ నుండి వచ్చి ఆ రోజు నిర్వహించిన పోటీల్లో తన తమ్ముని ప్రతిభను చూసి చాలా సంతోషపడింది తమ్ముడు భవిష్యత్ కాలంలో ఇంకా మంచి రికార్డులు సాధించాలని తన సోదరుని అభినందించింది జోసఫ్ ప్రిన్స్ మాట్లాడుతూ ఈ ప్రోత్సహం మా సంఘ కాపరి అయినా జోనదన్ నా తల్లిదండ్రులు నన్ను చిన్నప్పటి నుంచి కీబోర్డ్ మీద ప్రోత్సహించి ఈరోజు నేను ప్రపంచ గిన్నిస్ రికార్డు సాధించినందుకు నాకు చాలా సంతోషం ఉందని తన మాటల్లో తెలిపారు కుటుంబ సభ్యులు రక్తసంబందులు బంధువులు స్నేహితులు తదితరులు అభినందించారు.

## గిరిజన సంక్షేమ శాఖ డీడీగా చందన బాధ్యతల స్వీకరణ




భద్రాచలం : లోకల్ గైడ్ : భద్రాద్రి కొత్తగూడెం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ)గా చందన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో ఇన్‌చార్జి డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్ ఆమెకు అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చందన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి ఆమెకు అభినందనలు తెలియజేసి, విధుల నిర్వహణలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## ప్రజావాణిలో వచ్చిన ప్రతి వినతిని సత్వరమే పరిష్కరించాలి

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్01(లోకల్ గైడ్ న్యూస్):ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్,227 వినతులు స్వీకరణ.హనుమకొండ,ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కార చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జడ్పీ సీఈవో శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ రవి ప్రజలు వ్యక్తిగతంగా సమర్పించిన అర్జీలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,



ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువస్తున్నందున ప్రతి వినతిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల ఫిర్యాదులు, వినతులు పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సత్వర పరిష్కారం అందించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలు అందించడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి స్పష్టం చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో భూ సంబంధిత సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, రెవెన్యూ, పింఛన్లు, ఉపాధి, మౌలిక సదుపాయాలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 227 వినతులు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు ప్రజలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శ్రీను, సీపీఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఐఐటీలో సత్తా చాటిన గిరిజన విద్యార్థి బాదావత్ అఖిల

ఐఐటీలో 831 వ ర్యాంక్ సాధించిన అఖిల

తల్లి విజయను అభినందించిన దేవుని బండ తండా గ్రామ సర్పంచ్ ముడవత్ శ్రీను

కార్పొరేట్ విద్యను తలదన్నేలా షాద్నగర్ మొగిలిగిద్ద కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలలో చదివి సత్తా చాటిన బాధావత్ అఖిల

ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో మంచి స్థాయిలో ఎదగాలి సర్పంచ్ శ్రీను నాయక్



( లోకల్ గైడ్ షాద్ నగర్) షాద్నగర్ నియోజకవర్గం గంట్లవెల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించి, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో ఇంటర్ వరకు చదివిన ఓ విద్యార్థిని ఐఐటీ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 831వ ర్యాంక్ సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచింది.ఫరూక్‌నగర్ మండలం దేవునిబండ తండాకు చెందిన బాదావత్ అఖిల, వ్యవసాయ కూలీలైన బాదావత్ విజయ, (క్రీ,శే)గోపాల్ నాయక్ కుమార్తె. ఆమె 5వ తరగతి వరకు గంట్లవెల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివి, అనంతరం మొగిలిగిద్ద కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యను కొనసాగించింది. కష్టపడి చదువుతూ ఐఐటీ ప్రవేశ పరీక్ష రాశిన అఖిల ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఆల్ ఇండియా 831వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. దేవుని బండ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ మూడవత్ శ్రీను మాట్లాడుతూ..అఖిల సాధించిన ర్యాంక్ ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినులకు ప్రేరణగా నిలుస్తుందని సర్పంచ్ శ్రీను అన్నారు. అఖిలకు , గ్రామ ఉప సర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్ పి రాందాస్ నాయక్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు,

## జనగణన--2027 తొలి దశ ఇంటి జాబితా, ః గృహ గణన ప్రక్రియను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): భారత ప్రభుత్వం చేపడుతున్న జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న తొలి దశ ఇంటి జాబితా, గృహ గణన ప్రక్రియను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జనగణన కార్యక్రమ పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్, జిల్లాలో జరుగుతున్న గృహ గణన పనులపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు పునాది వంటిది. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ప్రతి గృహాన్ని సందర్శించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలి. ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారం పూర్తిస్థాయిలో సేకరించడంతో పాటు ఎలాంటి పొరపాట్లు లేకుండా అత్యంత జాగ్రత్తతో విధులు నిర్వహించాలి" అని సూచించారు.అలాగే, "గణన ప్రక్రియలో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలి. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి సర్వేను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలి" అని ఆదేశించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో గృహ గణన ప్రక్రియను మరింత వేగవంతం చేసి, వందకు వంద శాతం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

## మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం..

--- పెబ్బేరు మండల కేంద్రంలో చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే ...



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 1 (అంబటిస్వామి ప్రతినిధి). తెలంగాణ రాష్ట్రంలో మహిళాల అభ్యున్నతే పరమావధిగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెబ్బేరు మండల కేంద్రంలోని సహారా ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి లు పాల్గొన్నారు . గత నియంత ప్రభుత్వ అవినీతి అక్రమాలను ఎండగట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు సేవ చేసేందుకే తాను ఎల్లవేళలా కృషి చేస్తాన్నానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఫైల్ పైనే సంతకం చేశారని ఆయన చెప్పారు. కేవలం వనపర్తి నియోజకవర్గంకు సంబంధించి ఇప్పటివరకు 30 కోట్ల 29 లక్షల ను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని ఆయన తెలిపారు. రేషన్ కార్డులు లేక అవస్థలు ఎదుర్కొంటున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి రేషన్ కార్డులను అందజేస్తుందని, కేవలం వనపర్తి నియోజకవర్గం లో 37,500 కొత్త రేషన్ కార్డులను ప్రజలకు అందజేసినట్లు ఆయన వివరించారు. రేషన్ కార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికి దేశంలోనే ఎక్కడా లేని విధంగా సన్న బియ్యాన్ని అందిస్తున్న ప్రభుత్వం కేవలం కాంగ్రెసే నని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పంపిన చేసిన బతుకమ్మ చీరలను మహిళలు ఏ ఒక్కరు ధరించలేదని కేవలం అవి వ్యవసాయ పొలాల్లో అడవి పందులు రాకుండా ఉండేందుకు కట్టుకునేందుకే పనికి వచ్చాయని ఆయన అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు నాణ్యవంతంగా ఉండడంతో మహిళలు సంతోషంగా ధరించి వస్తున్నారని ఆయన అన్నారు.200 ల ఉచిత కరెంటు ఇచ్చి నిరుపేదలకు కరెంటు కష్టాలు దూరం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు మహిళలకు వడ్డీ లేని రుణాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలకు చైర్మన్లుగా, ఆర్టీసీ బస్సులకు ఓనర్లుగా, సోలార్ ప్లాంట్లకు ఓనర్లుగా, ఎన్నో రకాలుగా మహిళలను చైతన్యవంతం చేస్తూ వారి ఆర్థిక పురోభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో సూపర్ మార్కెట్లు రైస్ మిల్లులు గోదాముల సైతం మహిళల నిర్వహణతో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. నేడు మహిళల గురించి నాడు ఏ ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వలేదని ఇంట్లో కూతుర్ని ఇబ్బందులు పెట్టేవారు రాష్ట్రంలోని మహిళలను ఏ విధంగా మంచిగా చూస్తారని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను చూసి కళ్ళు మండుతున్నాయని కుళ్ళుకొని చేస్తున్నారని అలాంటివారికి అభివృద్ధి సంక్షేమ ఫలాలే బుద్ధి చెబుతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు, ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, పెబ్బేరు మండల అధ్యక్షుడు రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్ల సభను విజయవంతం చేయండి. క్రిస్టఫర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 1.(లోకల్ గైడ్)కేంద్ర ప్రభుత్వం దళిత క్రిస్టియన్ల ఎస్సీ హోదాను రద్దు చేయాలని కుట్రలు చేస్తుందని అందుకు నిరసనగా యావత్ క్రైస్తవ సమాజం ఒక్కటై పోరాటం చేయాలని టీఎస్ క్రిస్టఫర్ పిలుపునిచ్చారు.ఈనెల 13న నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్ లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరుతూ ఏఐసిఎఫ్ నల్లగొండ కో పెద్దమాము ఆర్డినేటర్ డేవిడ్ రాజు అధ్యక్షతన సోమవారం పట్టణంలోని సువార్త నిలయంలో వివిధ గ్రామం నుంచి జిల్లా వ్యాప్తంగా నల్లగొండ పాస్టర్ ఫెలోషిప్, పెద్దలు, రోమన్ క్యాథలిక్ పాదర్స్, ఎంప్లాయిస్ లు క్రైస్తవులు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి టీఎస్ క్రిస్టఫర్ పాల్గొని మాట్లాడుతూ దళిత క్రిస్టియన్ ల ఎస్సీ హోదాను రద్దు చేసే ఆలోచనను నిరసిస్తూ ఏఐసీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 13న నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్ లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని కోరారు. దళిత క్రైస్తవులకు న్యాయమైన హక్కు దళిత హోదా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘా ప్రతినిధులు, రోమన్ క్యాదలిక్ శౌరయ్య, సీబీసీ జేమ్స్, పాస్టర్ లు ప్రవీణ్, సమర్పణ కుమార్, మోసెస్, జాకబ్, ఫాదర్ జీవన్ కుమార్, చింత సుధాకర్, శ్రీను, యాకోబు, ప్రభుదాసు, రిటైర్డ్ హెచ్ఎం కొంపల్లి భక్షపతి, రిటైర్డు ఎస్సీఇ చిట్యాల పాల్ రాజు, మాచర్ల గిరి ప్రకాశ్, మాగి జోసెఫ్, మేడి లక్మయ్య, సంజీవయ్య,దుబ్బ ప్రేమ్ కుమార్, ఆనందమయ్య, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అందరూ "ఆకాశంలో ఒక తారలే"..







**సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా పాటల పూతోటలో విహరించిన గాయనీ గాయకులు..**

**చైతన్య హబ్ కిషోర్ దా ఆడిటోరియంలో "శ్రీ సరస్వతీ కళాపీఠం" కార్యక్రమం..**

**పాటలతో అదరగొట్టిన , బాలగంధర్వులు, గాయనీ గాయకులు..**

**ముఖ్య అతిథులుగా కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరీ, సీనియర్ నేత వీరాభిమాని తాండ్ర శ్రవణ్ రెడ్డి..**

**మురిపించిన చిన్నారులు.. మైమరపించిన పాటలు..**









అక్షరాలతో పాటకు ప్రాణం పోసి.. సంగీతంతో స్నానం చేయించి.. స్వరాలతో ముస్తాబు చేసి.. ఆనాటి సినీ ప్రముఖులు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా రూపొందించిన పాటలను మరోసారి తమ స్వరాలతో నేటి తరాలకు అందజేస్తుంది "శ్రీ సరస్వతి కళా పీఠం" (ఎస్.ఎస్.కే.పి). హైదరాబాద్ - విజయవాడ కేంద్రంగా ఎం.వి.జీవి రావు, రోజా మధిర దంపతులు ఏర్పాటు చేసిన ఈ కళా పీఠం ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ హిమాయత్ నగర్ లో గల చైతన్య హబ్ కిషోర్ దా ఆడిటోరియంలో ఈ పాటల పూతోటను ఏర్పాటు చేశారు. పదేళ్ల చిన్నారి మొదలుకొని ఏడు పదులు దాటిన వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ చూడ చక్కని సూపర్ స్టార్ కృష్ణ సినిమాలలోని ప్రత్యేక గీతాలను అదేవిధంగా ఇతర చిత్రాల గీత మాలికలతో అలరించారు. కళా పీఠానికి ముఖ్య సలహాదారుగా ఉన్న జర్నలిస్టు కేపీ ఈ కార్యక్రమానికి అన్నీ తానై వ్యవహరించారు. ఎప్పటిలాగే నిర్వాహకురాలు, గాయకురాలు, ముఖ్యంగా ఈల పాటలలో రికార్డు సృష్టించిన రోజా మధిర తన ఈల పాటతో కృష్ణా ముకుందా మురారి.. అనే భక్తి పాటతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎప్పటిలాగే అందరి చేత తన ఈల పాటతో కరతాళ ధ్వనులు చేయించారు. ఆల్ ఇండియా కృష్ణ, మహేష్ ప్రజా సేన అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి, కాంగ్రెస్ సీనియర్ నేత కాంగ్రెస్ తాండ్ర శ్రవణ్ రెడ్డి, మహానటి సావిత్రి కళా పీఠం నిర్వాహకురాలు పరుచూరి విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కేపీతోపాటు, గాయకులు రత్నకుమారి, దుర్గాప్రసాద్, రమణి, మోహన్, విష్ణు ప్రియ, ఉదయ భాస్కర్, మోహన్, ఆనంద్, లాంటి గాయకులతో పాటు పదేళ్ల చిన్నారి అక్షర, ఇంటర్మీడియట్ బాలికలు శరణ్యాక్షిత, మనస్విని, అస్మితా రెడ్డి తమ పాటలతో సంపూర్ణంగా అలరించారు.







## ప్రతిపాట ఆణిముత్యమే..

సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయనకు నివాళిగా అత్యధిక గీతాలు ఆయనకు సంబంధించినవి పాడగా, ఇతర చిత్రాల పాటలను కూడా పాడి అలరించారు. నమస్తే.. సుస్వాగతం.. వీక్షకులకు ఆహ్వానం పలుకుతున్నట్లుగా సాగిన జర్నలిస్ట్ కేపీ, విష్ణుప్రియలు పాడిన పాటతో మొదలైన ఈ కార్యక్రమంలో మెరుపులా మెరిశావు.. మౌనమేలనోయి.. మా ఊర్లో ఒక పడుచుంది.. దయ్యమంటే భయం అన్నది.. అభినందన మందారమాల.. రెక్కలు తొడిగి రెపరెపలాడి.. చినుకులారాలి.. ఆకాశంలో ఒక తార.. ఆనందోబ్రహ్మ.. ప్రియతమా నీ ఊపిరే నాకు ప్రాణం, ఇలాంటి హుషారైన పాటలతో పాటు.. నీలి కన్నుల నీడలలోన.. చుక్కలతో చెప్పాలని.. నీలో విరిసిన అందాలన్నీ.. హిమగిరి సొగసులు.. రాగమయి రావే.. అనురాగమయి రావే.. నడిరేయి ఏ జాములో.. సామజ వర గమన లాంటి పాత పాటలు.. రాణి ఓ రాణి లాంటి హాస్య గీతాలు.. హాయి హాయిగా ఆమని సాగే.. లలిత ప్రియ కమలం.. ఇలాంటి పాడిన గాయకులనే సవాలు చేసిన పాటలు.. ఉన్నాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల దాకా నిర్విరామంగా సాగిన ఈ కార్యక్రమంలో ఎన్నెన్నో మధుర గీతాలు మనసును తాకాయి..హుషారైన గీతాలు ఉత్తేజాన్ని కలిగించాయి.. భావ గీతాలు మురిపించి మైమరిపించాయి.




## అదరగొట్టిన గాయనీ గాయకులు..

సూపర్ స్టార్ కృష్ణ మరియు ఇతర చిత్రాల నుంచి అగరగొట్టే పాటలను అందరూ గాయనీ గాయకులు ఈ కార్యక్రమంలో తమ స్టైల్ లో అదరగొట్టారు. అద్భుతమైన పాటలను ఎంపిక చేసి వాటిని పాడి నూటికి నూరు శాతం అలరించారు. ముఖ్యంగా చిన్నారి శరణ్యాక్షితతో కేపీ కలిసి పాడిన సింహాసనంలోని ఆకాశంలో ఒక తార.. కార్యక్రమ టైటిల్ సాంగ్ వీక్షకులను పాట లేచి నిలబెట్టి చప్పట్లు కొట్టించింది. అలాగే చిన్నారి అక్షరతో కలిసి పాడిన రాణి ఓ రాణి పాట మరోసారి వేదిక మీద నవ్వులు పూయించింది. అస్మితా రెడ్డి తో పాడిన చినుకులా రాలి.. విష్ణు ప్రియతో పాడిన కొంగే జారిపోతుంది.. ప్రియతమా నీ ఊపిరి నాకు ప్రాణం .. ముద్దులతో ఓనమాలు నేర్పించనా.. ప్రేమ గీతం పక్కన పెట్టు.. వాహవా నీ యవ్వనం.. మనస్వినితో పాడిన రెక్కలు తొడిగి రెపరెపలాడి.. జుంబారే జుంజుంబారే.. ఎక్కడో చూసిన జ్ఞాపకం.. అక్షరతో పాడిన కూనలమ్మ కూనలమ్మ.. లాంటి పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చూసేవారి గుండెల్లో గూడు కట్టుకున్నాయి.. అదేవిధంగా అన్నదమ్ముల సవాల్ చిత్రంలోని నాకోసమే నీవున్నది.. ఆకాశమే అవునన్నది.. గూడుపుఠాణి చిత్రంలోని కన్నులైనా తెరవని ఓ చిన్ని పాప స్వాగతం.. ఇలాంటి పాటలు ఆకట్టుకున్నాయి.

## జోరుగా.. హుషారుగా..

కార్యక్రమం ఆద్యంతం జోరుగా హుషారుగా సాగింది.. ట్రాక్ మాస్టర్ సుదర్శన్ సహ గాయకులతో కలిసి పాడిన మా ఊళ్లో ఒక పడుచుంది... దయ్యం అంటే భయమన్నది.. పాట చప్పట్లు కొట్టించింది. అదేవిధంగా సాక్షి సినిమాలోని రారు రారు ఈ లోకం.. రారు ఎవరు నీకోసం.. దేవుడు చేసిన మనుషులు చిత్రంలోని తొలిసారి నిన్ను.. చూశాను నేను పాటలు ఆకట్టుకున్నాయి. ఇక మరో గాయకులు ఉదయభాస్కర్ వేదికపై పాడుతూనే చిలిపి స్టెప్పులతో అలరించారు. గాయని మణులు రోజా మధిర, రత్నకుమారి, రమణి హరి, విష్ణు ప్రియ, దుర్గాప్రసాద్, ఆనంద్, మోహన్ తదితరులు వేదికపై పాడిన పాటలు హైలెట్ గా నిలిచాయి.

## బాలికలూ.. భళా..

ఆనాటి మధుర గాయకులే ఈ పాట పాడేందుకు తాము చాలా కష్టపడ్డాం.. అని చెప్పుకున్న పాటలను మంచినీళ్ల ప్రాయంగా అవలీలగా పాడి అలరించారు బాలికలు. పదేళ్ల చిన్నారి అక్షర గురించి అందరికీ తెలుసు. తాజాగా ఈ చిచ్చరపిడుగు కు జోడిగా శ్రీ సరస్వతి కళా పీఠానికి మొదటిసారిగా విచ్చేసిన బాలికలు శరణ్యాక్షిత, మనస్విని, అస్మితా రెడ్డి ఆదివారం వేదికను పంచుకున్నారు. అద్భుతమైన పాటలతో అలరించారు. ముఖ్యంగా శరణ్యాక్షిత హాయి హాయిగా ఆమని సాగే, ఆహనా పెళ్ళంట.. ఓహోనా పెళ్ళంట.. పాటను పాడి ఔట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్ ద్వారా చప్పట్లు కొట్టించింది. అలాగే అస్మిత లలిత ప్రియ కమలం విరిసినది అన్న పాట దుర్గాప్రసాద్ తో కలిసి పాడి ఆకట్టుకుంది. ఇక మనస్విని హిమగిరి సొగసులు.. నువ్వు నా ముందుంటే.. లాంటి పాటలతో ఆకట్టుకుంది. ఇక చిన్నారి అక్షర పాడిన పాటలు గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు.. తాను పాడిన ప్రతిపాట అలరించింది. ముఖ్యంగా బాలిక తండ్రి యాదగిరితో కలిసి పాడిన ఇది చెరగని ప్రేమకు శ్రీకారం.. పాట అందర్నీ ఆకట్టుకుంది.

## సన్మానాలు.. సత్కారాలు..

కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన గాయని గాయకులందరినీ వేదికపై శ్రీ సరస్వతి కులాపీఠం నిర్వాహకురాలు రోజా మదిర, ముఖ్య అతిథి ఎండి ఖాదర్ గోరి, సీనియర్ జర్నలిస్టు కేపీ, సీనియర్ నాయకులు ఉదయభాస్కర్ చేతుల మీదుగా సత్కరించారు. అదేవిధంగా వేదికపై అద్భుతంగా పాడి అలరించిన బాలగంధర్వులు అస్మిత, శరణ్యాక్షిత, మనస్విని, అక్షర లకు నగదు పురస్కారాలు సంస్థ తరఫున అందించారు. అదేవిధంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎండి ఖాదర్ గోరి, తాండ్ర శ్రావణ్ రెడ్డి లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎండి ఖాదర్ గోరి మాట్లాడుతూ.. సూపర్ స్టార్ కృష్ణతో తనకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. నేను ఆయన కుటుంబంలో ఒక సభ్యుడిగా మెలిగాను అని, ఆయనను జీవితాంతం మర్చిపోలేనని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తన సహకారం




ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. తాండ్ర శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులతో పాటు సోదరుడు కెపి వర్ధమాన గాయకులను వెలుగులోకి తెచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం అపూర్వమని అన్నారు. అద్భుతంగా పాటలు పాడి అలరించిన చిన్నారి గాయకులకు మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చివరిగా రోజా మధిర మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి కొత్త కొత్త గాయకులను వెలుగులోకి తెచ్చేందుకు తమ ప్రయత్నం నిరంతరం కోనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు..

## ఉపాధి హామీ కూలీల అవగాహన సదస్సు




ఆమనగల్లు జూన్ 1 (లోకల్ గైడ్) రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణ కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం రక్షణకై ఉపాధి కూలీల అవగాహన సదస్సును లాలూ నాయక్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరు జగన్ మరియు అధ్యక్షులు పెరుమాండ్ల అంజయ్య హాజరై వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రెండవ సారి అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి చివరికి చట్టాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగా ఉపాధి హామీ కూలీల పొట్టగొట్టే విధానంలో రెండుసార్లు ఫోటో దింపే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండించారు. రెండు పూటల ఫోటో తీసే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, మాత్మ గాంధీ పేరుతో ఉన్న ఉపాధ్యాయుని చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, జి రాంజీ పేరును తొలగించాలని, ఉపాధి హామీ కూలీలకు పరమాంధభ భీమ సౌకర్యం కల్పించాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, వేసవిలో పనిచేస్తున్న కూలీలకు పని వద్ద మంచినీళ్లు నీడ సౌకర్యం కల్పించి కూలీలకు వడదెబ్బ కాపాడుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా కూలీలకు రోజువారి వేతనము 800 చెల్లిస్తూ సంవత్సరానికి కనీసం 200 రోజుల పని దినాలను కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26 వేల జీతం ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాలలో సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి తొలగించాలని ప్రయత్నాలు కొనసాగిస్తే ఉపాధి హామీ కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం ఆమనగల్ మండల కమిటీని 12 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా కొప్పు రమేష్ కార్యదర్శిగా లాలు నాయక్ కమిటీ సభ్యులుగా రవీందర్ పర్వతాలు విక్రమ్ వెంకటయ్య నిర్మల చందు యాదయ్య కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## గాదెపాడులో ఉపాధి హామీ పనులు ప్రారంభం

-సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 1 : మండలంలోని గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పొడుగు లక్ష్మయ్య కుంటలో ఉపాధి హామీ పనులను ప్రారంభించిన గాదెపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ , వార్డు మెంబర్ కల్తి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ గూగుల్ కేవలా, గ్రామ పెద్దలు , ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత తీవ్రంగా ఎక్కువగా ఉన్నందున ఉదయం 5:30 గంటలకు కూలీలు ఈ యొక్క ఉపాధి హామీ పనిలో పాల్గొనడం జరుగుతుంది , ప్రతి ఒక్క ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న వారు ఈ యొక్క ఉపాధి హామీ పనులకు వచ్చి వారి యొక్క పని దినాలని వినియోగించుకోవాల్సిందిగా కోరడం జరిగింది. అలాగే ఎవరెవరికి అయితే జాబ్ కార్డు ఉన్నాయో ప్రతి ఒక్కరూ ఆ యొక్క పని దినాలను ఉపయోగించుకోకుండా ఉంటే వారి యొక్క జాబ్ కార్డులు హోల్ లో పెట్టడం జరుగుతుంది అనీ కావున ప్రతి ఒక్కరూ జాబ్ కార్డు పని దినాలను వినియోగించుకోవాల్సిందిగా సర్పంచ్ రంజిత్ కుమార్ ఉపాధి హామీ కూలీలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## 18 కిలోల గంజాయి పట్టివేతలో
## కీలక పాత్ర పోషించిన ప్రైవేట్ బస్ కండక్టర్‌కు..డీసీపీ సన్మానం

-అనుమానాస్పద లగేజీపై అప్రమత్తతతో రూ.20 లక్షల విలువైన గంజాయి స్వాధీనం




సైబరాబాద్, మే 1 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కండక్టర్ అప్రమత్తతతో సుమారు 18 కిలోల గంజాయి పట్టుబడిన ఘటనలో అతనిని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకం అందజేశారు. మే 30వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో, హైదరాబాద్‌లోని మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో ఆరుగురు వ్యక్తులు ఔరంగాబాద్‌కు పంపించేందుకు షిర్డీకి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఒక లగేజీ బ్యాగ్‌ను ఉంచేందుకు ప్రయత్నించారు. బ్యాగ్‌పై అనుమానం వచ్చిన బస్సు కండక్టర్ అందులో ఉన్న వస్తువుల గురించి వారిని ప్రశ్నించగా, వారు సరైన సమాధానం ఇవ్వకుండా అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో కండక్టర్ ఆ లగేజీ బ్యాగ్‌ను మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి బ్యాగ్‌ను తనిఖీ చేయగా, అందులో సుమారు 18 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ మార్కెట్‌లో సుమారు రూ.20 లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గంజాయి రవాణాకు పాల్పడిన ఆరుగురు వ్యక్తులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. గంజాయి పట్టివేతలో బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీసులకు సహకరించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కండక్టర్‌ను కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ శాలువాతో సత్కరించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేసి అభినందించారు. పోలీసుల దృష్టికి అనుమానాస్పద కార్యకలాపాలను తీసుకురావడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.

## బిజెపి పార్టీలో చేరిక:తిమ్మాపురం గ్రామ
## టిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధానకార్యదర్శి....పండుగ రాజు

పరకాలనియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు...వెల్లడి



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,జూన్01(లోకల్ గైడ్ న్యూస్):పరకాల నియోజకవర్గం లో సోమవారం రోజున సంగెం మండలంలోని తిమ్మాపురం గ్రామ టిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పండుగ రాజుని బిజెపిలోకి ఆహ్వానించి కండువా కప్పిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సంగెం మండల పార్టీ అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి సర్పంచి బెజ్జంకి శేషాద్రి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి రహమతుల్లా తిమ్మాపురం పోలింగ్ బూత్ అధ్యక్షులు రమణ చారి పండుగ రాజు నార్లవాయి బిజెపి నాయకుడు దామెరపుల వీరేష్ తదితరులు పాల్గొన్నారు....

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను జూన్ 2న సీఎం ప్రకటించాలి

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు - సాధన రౌండ్ టేబుల్ సమావేశం లో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవితహైదరాబాద్:తెలంగాణ అమరుల ఆకాంక్షలు, ఉద్యమకారుల పోరాటం ఫలితంగా ఏర్పడిన తెలంగాణపై ఆంధ్రా నాయకుల పెత్తనాన్ని సహించబోమని టీఆర్ఎస్ ఛీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో జరిగిన "ఉద్యమకారుల ఆకాంక్షలు - సాధన" పై రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత మాట్లాడారు. తెలుగు ప్రజలు రెండు రాష్ట్రాలుగా విడిపోయినప్పటికీ





ఎలాంటి విభేదాలు లేకుండా కలిసే ఉన్నారని గుర్తు చేశారు. కానీ రాజకీయ నాయకులే తెలంగాణ అస్తిత్వంపై దాడి చేస్తూ పెత్తనం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ అస్తిత్వాన్ని తెలంగాణ రక్షణ సేన మాత్రమే కాపాడుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి రాగానే ఇక్కడ ఉన్న ఆంధ్రా నేతల విగ్రహాలను ఆంధ్రాకు పార్సల్ చేస్తామని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణలో ఆంధ్రా రాజకీయ నేతల ఏజెంట్ సీఎంగా ఉండటంతో మళ్లీ ఈ ప్రాంతంలో కుట్రలు మొదలు పెట్టారని విమర్శించారు. ఆంధ్రాలో 12 ఏళ్లు గడిచిన రాజధాని నిర్మాణం చేతకాక ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. మన అస్తిత్వం పై దాడి చేస్తూ వారి సంస్కృతిని రుద్దుతామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ తల్లి మీద కన్నేస్తే ఊరుకునే తెలంగాణ కాదన్నారు. తమతో పెట్టుకున్న వాళ్లెవరు బాగుపడలేదని...ఇప్పటికే ఒకసారి పెట్టుకుంటే తెలంగాణ సాధించుకున్నామని గుర్తు చేశారు. మళ్లీ తమతో పెట్టుకుంటే పళ్లు రాలుతాయని హెచ్చరించారు. టీఆర్ఎస్ 2.0 అంటే ఎలా ఉంటుందో చూపిస్తామని హెచ్చరించారు. విగ్రహాలు పార్సిల్ చేస్తాంతెలంగాణలో ఆంధ్రా నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేస్తుండటంపై టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కచ్చితంగా తమ అస్తిత్వంపై దాడియే అన్నారు. తమతో పెట్టుకుంటే గతంలో తెలంగాణ తెచ్చుకున్నామని గుర్తు చేశారు. మరోసారి తమ జోలికి వస్తే ఈసారి పళ్లు రాలగొడతామని హెచ్చరించారు. టీఆర్ఎస్ 2.0 ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు. తెలంగాణ లో ఏర్పాటు చేస్తున్నఆంధ్రా నాయకుల విగ్రహాలను తమ పార్టీ అధికారంలోకి వచ్చాక పగలకొట్టి మరీ పార్సిల్ చేస్తామని చెప్పారు. తెలంగాణ ప్రజలు ఎంతో సహన శీలురని... అందుకే ఇప్పటికీ కూడా ఆంధ్రా నాయకుల విగ్రహాలు ఇక్కడ ఉన్నప్పటికీ గౌరవిస్తున్నామన్నారు. కానీ శృతి మించితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కవిత హెచ్చరించారు. తెలంగాణలో ఆంధ్రా నాయకుల విగ్రహాలు పెడుతున్నట్లుగానే ఆంధ్రాలో తెలంగాణ నాయకుల విగ్రహాలు పెడతారా అని ప్రశ్నించారు. పీవీ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ సహా తెలంగాణ అమరవీరుల విగ్రహాలు పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. మన సీఎం ఆంధ్రా రాజకీయ నేతల ఏజెంట్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా రాజకీయ నేతల ఏజెంట్ అని కవిత ఆరోపించారు. ఆయన సహకారంతోనే తెలంగాణపై ఆంధ్రా నాయకులు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన మొదట్లో ఈ ప్రాంతం గురించి మాట్లాడాలంటే భయపడే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. కానీ ఎప్పుడైతే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారో అప్పటి నుంచి మళ్లీ కుట్రలు మొదలయ్యాయన్నారు. తెలంగాణ మేధావులు ప్రొఫెసర్ నాగేశ్వర్, పాశం యాదగిరి లాంటి వాళ్లు తమ విశ్లేషణలు చేస్తే ఆంధ్రా పోలీసులు ఇక్కడకు వచ్చి అరెస్ట్ చేస్తామని చెప్పే ధైర్యం చేయటమేమిటనీ ప్రశ్నించారు. ఆంధ్రా ప్రజలతో తమకు ఎలాంటి ఇబ్బంది లేదని ...కానీ ఆంధ్రా రాజకీయ నాయకులతో మాత్రం సమస్య ఉందన్నారు. తెలంగాణ సెక్రటేరియేట్ లో, ఇక్కడి రాజకీయాల్లో వేలు పెడతామంటే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని కవిత తేల్చిచెప్పారు.రాజధాని నిర్మాణం చేతకాకఆంధ్రా నాయకులకు రాజధాని నిర్మాణం చేతకాకనే అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కవిత ఆరోపించారు. రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతున్న రాజధాని నిర్మించటంలో రెండు పార్టీలు ఫెయిలయ్యాయన్నారు. దీన్ని ప్రజలను డైవర్ట్ చేయటానికి మహానాడులో తెలంగాణ వ్యక్తితోనే తెలంగాణ అనే పదం డిక్షనరీ లేదని అనిపించారని విమర్శించారు. మెడకాయ మీద తలకాయ ఉన్నోడెవడు అలా మాట్లాడడని చెప్పారు. ఇవన్నీ యాధృచ్ఛికంగా కాకుండా పథకం ప్రకారం జరుగుతున్న కుట్రలని కవిత చెప్పారు. రాజ్యాంగం తమకు తెలంగాణ ఇచ్చిందని గుర్తు చేశారు. మీ డిక్షనరీ లో తెలంగాణ ఉంటే ఎంత లేకుంటే ఎంత అంటూ ఫైర్ అయ్యారు. వానకాలం వచ్చిందంటే సెక్రటేరియేట్ లోకి నీళ్లు, రాజధాని మునిగిపోవటం అనేది ఆంధ్రా ప్రజలకు అవమానమని కవిత అన్నారు. నాయకులకు ఏదైనా అయితే వైద్యం కోసం హైదరాబాద్ కు వస్తున్నారని...కానీ ప్రజల పరిస్థితి ఏంటన్నారు. నెల్లూరు వాళ్లు చెన్నైయ్ కి, అనంతపురం వాళ్లు బెంగళూరుకు, విజయవాడ వాళ్లు హైదరాబాద్ కు రావాల్సిందేనా అని ప్రశ్నించారు. రాజధాని నిర్మాణం కోసం 80 వేల ఎకరాలు సేకరిస్తున్నారని...అదంతా రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమేనని విమర్శించారు. పాలన సౌలభ్యం కోసం కొన్ని భవనాలు నిర్మించేందుకు 80 వేల ఎకరాలు ఎందుకన్నారు. ఈ విషయంలో అవసరమైతే ఆంధ్రా ప్రజల హక్కుల కోసం పోరాడుతామని కవిత చెప్పారు. 11 రోజులు పస్తులున్న వ్యక్తిని ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటుందా?తెలంగాణలో నవ నిర్మాణ్ పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని పవన్ కళ్యాణ్ సిద్ధమవటంపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటు జరిగినప్పుడు 11 రోజులు పస్తులుండి బాధపడిన వ్యక్తికి ఈ ప్రాంతం మీద ప్రేమ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా సభలు పెట్టుకోవచ్చని...సినిమా యాక్టర్ గా రెండు డైలాగ్ చెప్పుకోని సభ పెట్టుకోవచ్చని అన్నారు. తెలంగాణలో నవ నిర్మాణ్ సంగతి తర్వాత ముందు ఆంధ్రా సెక్రటేరియేట్ నీళ్లు రాకుండా చూసుకోవాలని పవన్ కు సలహా ఇచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆయన పోటీ చేసిన యోగా చేసిన ఒక్క ఓటు కూడా రాదన్నారు. తెలంగాణ తల్లిపై కన్నేస్తే ఊరుకోంతెలంగాణలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్న పవన్ కళ్యాణ్ కు, తెలంగాణలో విస్తరిస్తామని ప్రకటించిన లోకేష్ కు కలిసి కవిత కౌంటర్ ఇచ్చారు. విస్తరించటానికి లోకేష్ బాబు ఇదేం మీ సామ్రాజ్యం కాదని చెప్పారు. అసలు ఆంధ్రా నాయకులు ఎప్పుడైనా తెలంగాకు మంచి జరగాలని కోరుకున్నారా అని కవిత ప్రశ్నించారు. టీడీపీ, జనసేన, వైసీపీ నాయకులు మన నీళ్లు దోచుకుందామని చూశారే తప్ప సమానంగా పంచుకుందాని ఏనాడైన అన్నారా అని కవిత నిలదీశారు. ఈ ప్రాంతం మీద ఏ మాత్రం ప్రేమ లేని వాళ్లు ఇక్కడ రాజకీయాలు చేస్తామంటే ప్రజలు అన్ని గమనిస్తారని చెప్పారు. తెలంగాణ తల్లి మీద కన్నేస్తామంటే ఊరుకునే ఎడ్డి తెలంగాణ ఇది కాదని కవిత స్పష్టం చేశారు. అదే విధంగా తమకు ఆంధ్రా ప్రజలతో ఎలాంటి సమస్య లేదన్నారు. తెలంగాణను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్న ఆంధ్రా రాజకీయ నాయకులతోనే అసలైన సమస్య అని అన్నారు. ఆంధ్రాలో రైతులను, ప్రజలను దోచుకున్నది చాలక తెలంగాణను కూడా దోచుకుంటారా అని నిలదీశారు. కర్ణాటకలోనో, తమిళనాడులోనో మీ పార్టీ విస్తరించుకోవాలని తెలంగాణలో మిమ్మల్ని ప్రజలు నమ్మరని చెప్పారు. ఇక్కడి ప్రజలు మీ పార్టీలను నమ్మకపోవటంతోనే దుకాణాలు బంద్ చేసుకున్న సంగతి మర్చిపోయారా అని వారికి గుర్తు చేశారు. ఉప్పల్ భగాయత్ భూములు స్వాధీనం చేసుకుంటాంతెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. రేపు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులకు 250 గజాల భూమికి సంబంధించి ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని కవిత కోరారు. లేదంటే భూపోరాటాలు తప్పవని హెచ్చరించారు. రేపటి నుంచి ప్రభుత్వానికి సరిగ్గా నెల రోజులు సమయమిస్తామని ఈ లోగా ఇస్తామన్న భూమి ఇవ్వకపోతే భూపోరాటాలు తప్పవన్నారు. ఉప్పల్ భగాయత్ లోని 350 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని కవిత ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జులై 2 న లక్షలాది మంది ఉద్యమకారులతో హైదరాబాద్ మహాసంద్రంగా మారుతుందని చెప్పారు. కేసులు లేనివాళ్లు, ఉన్న వాళ్లు అంటూ ఉద్యమకారులకు ద్రోహం చేస్తే సహించేది లేదని కవిత అన్నారు. మొదటి దఫాలో కేసులు ఉన్న వాళ్లకు భూములు కేటాయించాలని తర్వాత మిగతావారికి ఇవ్వాలన్నారు. ఇక ప్రభుత్వం వేసిన కేకే, పీకే కమిటీ తో అయ్యేదేమీ లేదన్నారు. ఆ కమిటీకి కాయకల్ప చికిత్స చేయాల్సి ఉంటుందని కవిత అన్నారు. కేవలం కాలయాపన కోసమే కేకే కమిటీ వేశారని చెప్పారు. కమిటీ తో సంబంధం లేకుండా అమరవీరుల కుటుంబాలకు స్వతంత్ర సమరయోధుల హోదా ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరపాలితెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు అన్యాయం జరిగిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం వస్తుందో లేదో తెలియని సమయంలో ఎంతో మంది ప్రాణత్యాగానికి సిద్ధపడి ఉద్యమం చేశారని చెప్పారు. ఎంతో మంది ప్రాణ త్యాగంతో రాష్ట్రం తెచ్చుకున్నామని కవిత గుర్తు చేశారు. అందుకే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇప్పటి యువతకు తెలంగాణ ఉద్యమం గురించి తెలియదని చాలా మంది అంటుంటారని...కానీ వాళ్లు మనకన్నా ఉషారే ఉన్నారని చెప్పారు. 1969 లో జరిగిన ఉద్యమంలో మొట్ట మొదట అమరులయ్యింది కూడా కృష్ణ, శంకర్ అనే యువకులేనని కవిత గుర్తు చేశారు. ఆ తర్వాత కాసు బ్రహ్మానంద రెడ్డి రాక్షసత్వంతో 369 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఆనాటి ఉద్యమం రాజకీయ కారణాలతో వీగిపోయిందన్నారు. ప్రజలు మాత్రం తొలి, మలి దశలో ఎంతో స్పష్టతతో ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. తొలి, మలి దశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాల్సి ఉందన్నారు. తాము అధికారంలో వచ్చాక అమరవీరుల కుటుంబాలకు కోటి రూపాయలు ఇస్తామన్నారు. తాము పార్టీ ఏర్పాటు చేసిందే తెలంగాణ అస్తిత్వ, హక్కుల పరిరక్షణ కోసమని చెప్పారు. మీ అందరీ ఆశీస్సులతో మరింత ముందుకు వెళ్తామని కవిత స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారుల సంఘాల నేతలు పాల్గొన్నారు. కుసుమ సిద్ధారెడ్డి, పాలమూరు జ్యోతిరాజ్, నవీన్ యాదవ్, సామ అంజిరెడ్డి, మల్లారి అనిల్ కుమార్, రామగిరి ప్రకాశ్, పూస శ్రీనివాస్, కొడిమ్యాల కృష్ణ, బోగె పద్మమ్మ, మాదాసు శ్రీనివాస్, సాజదా సికిందర్, బాన్సువాడ చందు, రంజిత్ కుమార్, మధు రావు, దామోదర్ గౌడ్, తన్వీర్ సుల్తానా, బీరకాయల మధుసూదన్, మూల ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై పోరాటం చేసేందుకు ముందుకు వచ్చిన కవిత గారితో కలిసి నడుస్తామని చెప్పారు.ఆగస్ట్ 6 లోపు జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటు చేయాలిప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్నిఆయన జయంతి అయిన ఆగస్ట్ 6 నాటికి పూర్తయ్యేలా ఏర్పాటు చేయాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి కవిత లేఖ రాశారు. ట్యాంక్ బండ్ పైన వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తెలంగాణ జాగృతి సంస్థకు అనుమతినివ్వాలన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహ ఏర్పాటుతో విగ్రహ ప్రాంగణం గ్రీనరీ నిర్వహణ కూడా తమ సంస్థ పక్షాన చూస్తామని లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ప్రత్యేక రాష్ట్రమే ఏకైక పరిష్కారమని నమ్మి తుదికంటా పోరాడిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని గుర్తు చేశారు. అలాంటి మహనీయుని కాంస్య విగ్రహాన్ని 12 ఏళ్లు అయినా ఏర్పాటు చేయకపోవటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాదులో అధికారికంగా జయశంకర్ సార్ విగ్రహం కొలువు తీరడం ఒక చారిత్రక అవసరమని అన్నారు.

# ఎంతో మంది త్యాగధనులు, ఉద్యమ కారులను అందించిన ఘనచరిత్ర ఎఐఎస్ఎఫ్‌దీ.

"ఎగసిన ఉద్యమ తరంగం ఎఐఎస్ఎఫ్ " పుస్తకావిష్కరణలో పలువురు నేతలు.




హైదరాబాద్, జూన్ 1, ( లోకల్ గైడ్ ): ఎంతో మంది త్యాగధనులు, ఉద్యమ కారులను ఈ దేశానికి అందించిన గొప్ప చరిత్ర అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్ఎఫ్)దని పలువురు వ్యక్తులు అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం తృణ ప్రాయంగా తమ ప్రాణాలను అర్పించిన ఆత్యాగధనుల విలువలను, వారి ఆలోచనలను, వారికి ఉన్న నిబద్ధత భవిష్యత్ తరతరాలకు అందించాల్సి అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఎఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పి.శ్రీనివాస్ నాయుడు తన దశాబ్దకాల స్వీయ అనుభావాలతో రాసిన "ఎగసిన ఉద్యమ తరంగం ఎఐఎస్ఎఫ్ " అనే పుస్తకాన్ని ఈ సభలో కేరళం సిపిఐ కార్యదర్శి, మాజీ మంత్రి బినయ్ విశ్వం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర




మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస రెడ్డి, సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ల పల్లి శ్రీనివాస్ రావు, సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా, సిపిఐ సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాపరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపి బి.వినోద్ కుమార్,ఎఐటియుసి సీనియర్ నాయకురాలు బి.వి.విజయలక్ష్మి,ఎఐఎస్ఎఫ్ రాష్ట్రఅధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ఆంధ్రప్రదేశ్ ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల వలరాజు, ప్రధాన కార్యదర్శి నాసర్జీ పుస్తక రచయిత పి. శ్రీనివాసు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బినయ్ విశ్వం మాట్లాడుతూ ఈ దేశంలో విద్య, జ్ఞానం కం డబ్బుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న పరిస్థితులు నెలకొన్నాయని, ఇది మన పూర్వీకులు పోరాడిన భారతదేశం కాదనిఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, జ్ఞానం వంటి విలువలే మన భవిష్యత్తుకు పునాది అని ఆ విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎఐఎస్ఎఫ్ విలువలు తరతరాలకు కొనసాగుతాయని విశ్వసిస్తునన్నారు. వివిధ ప్రాంతాల నుంచి, వివిధ వృత్తుల నుంచి వచ్చిన మనమందరినీ ఒకే బంధం కలుపుతోందని, అది ఎఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ1936 ఆగస్టులో ఆవిర్భావించిన ఎఐఎస్ఎఫ్ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమేకాకుండా ఎంతో మంది గొప్ప గొప్ప వ్యక్తులను అందించిన ఘన చరిత్ర ఉందన్నారు. విద్యా వ్యవస్థ, విద్యార్థి సంఘాలు ప్రగతిశీలంగా ఉన్నప్పుడే దేశంలో మేధావంతులతో కూడిన దేశంగా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అయితే పాలకులు విద్యార్థి సంఘాలను ఎన్నికలు నిర్వహించకుండా కుట్రలు పన్నారని విమర్శించారు. గతంలో తరహాలో మిలిటెంట్ ఉద్యమాలకు సిపిఐ సన్నద్ధం అవుతోందని పేర్కొన్నారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పుస్తక రచయిత శ్రీనివాస్ నాయుడు అనంతపురం జిల్లా నుంచి విద్యార్థి నాయకుడుగా వచ్చి రంగరెడ్డి జిల్లాలో రాజకీయ నాయకుడికి ఎదిగరని పేర్కొన్నారు. ఉద్యమం ఎక్కడా ప్రారంభించాలో, దానిని ఎప్పుడు ముగించాలో బాగా తెలిసిన నాయకుడని ప్రశంసించారు. బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు కొత్త రకం సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి ప్రగతిశీల భావాలు కల్గిన నేతలందరూ ఆలోచనలు చేయాల్సి అవసరముందని పేర్కొన్నారు. కె.రామకృష్ణ మాట్లాడుతూ ఎఐఎస్ఎఫ్ ఎంతో మంది నాయకులకు భవిష్యత్‌ను ఇచ్చిందన్నారు. పుస్తక రచయిత శ్రీనివాస్ నాయుడు గాని, తను కానిరోజు ఈ స్థాయిలో ఉండడానికి ఎఐఎస్ఎఫ్ అని తెలిపారు. అజీజ్ పాషా మాట్లాడుతూ ఎఐఎస్ఎఫ్ కోసం ఎంత చెప్పినా తక్కువేనని అన్నారు. నాడు ఎఐఎస్ఎఫ్ నాయకులు చేసిన పోరాటాలను ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు ఎఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\